


RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 130 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శుక్రవారం 7 మార్చి 2025 | వెల : 4/-







# ఎస్సీ వర్గీకరణకు గ్రీన్ సిగ్నల్

- ఎస్సీ వర్గీకల ముసాయిదా బిల్లుకు తెలంగాణ కేబినెట్ ఆమోదం
- రేవంత్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ కేబినెట్ సమావేశం
- న్యాయపరమైన చిక్కులు లేకుండా తుది మెరుగులు దిద్దాలని ముఖ్యమంత్రి ఆదేశాలు
- కొనసాగుతున్న తెలంగాణ మంత్రివర్గ సమావేశం



హైదరాబాద్

ఎస్సీ వర్గీకరణ ముసాయిదా బిల్లుకు తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. న్యాయ నిపుణుల సలహాలు తీసుకుని ముసాయిదా బిల్లుకు తుది మెరుగులు దిద్దాలని, న్యాయపర చిక్కులు లేకుండా చూడాలని సూచించారు. కాగా, సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో కేబినేట్ భేటీ కొనసాగుతోంది. కాగా, మాల, మాదిగ, దక్కలి.. ఇలా తెలంగాణలో 59 ఎస్సీ కులాలు ఉన్నాయి. ఆ జాబితాలోని కులాలకు ప్రభుత్వ విద్య, ఉద్యోగాల్లో కొంత శాతం వరకు రిజర్వేషన్ ఉంటుంది. తెలంగాణలో అది 15 శాతం ఉంది. అంటే వందలో 15 ఉద్యోగాలు ఈ కులాలకు చెందిన వారికే ఇస్తారు. అయితే, ఆ జాబితాలోని కులాల మధ్య కూడా అసమా నతలు ఉన్నాయి. అందులో కొన్ని కులాలు ముందున్నాయి, మరి కొన్ని కులాలు వెనుకబడి ఉన్నాయని ఆయా కులాల వారు చెబుతూ వచ్చారు. దీనివల్ల ఎస్సీలకు మొత్తంగా ఇచ్చిన రిజర్వేషన్లను కొన్ని కులాలే ఉపయోగించుకుని ముందుకు వెళ్తున్నాయనీ, మిగతా వారు వెనుకబడే ఉంటున్నారనీ ఇతర కులాల వారు ఆరోపిస్తూ వస్తున్నారు. బడ్జెట్ సమావేశాల నిర్వహణ, ఆ సమావేశాల్లో ప్రవేశపెట్టాల్సిన బిల్లులపై కూడా ఈ మంత్రివర్గ సమావేశంలో చర్చించినట్లు సమాచారం. యాదగిరిగుట్ట దేవస్థానం బోర్డుకు సంబంధించి ఎండోమెంట్ సవరణ బిల్లుపై కూడా మంత్రివర్గ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకోనున్నారని తెలుస్తోంది. - మిగతా3లో

# దిష్టిబొమ్మలుగా ఉంటే ప్రయోజనం ఏంటి

**చెన్నై:** దేశంలో తాజా జనాభా లెక్కల ప్రకారం ఎంపీల సంఖ్య పెంచి, వారిని అలంకార బొమ్మలుగా కూర్చొబెట్టడం వల్ల కలిగే ప్రయోజనం ఏమిటని తమిళగ వెట్రి కళగం అధ్యక్షుడు, సినీ నటుడు విజయ్ ప్రశ్నించారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన వల్ల రాష్ట్రానికి ఏదైనా అన్యాయం జరుగుతుందని తెలిస్తే అన్ని పార్టీలతో కలిసి టీవీకే పోరాటం చేస్తుందని ఆయన బుధవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. భారత రాజ్యాగంలోని 84వ ఆర్టికల్ సవరణ మేరకు లోక్‌సభ సీట్ల పునర్విభజనను 2026 వరకు నిలుపుదల చేసారన్నారు. ఆ తర్వాత పునర్విభజనపై కేంద్రం దృష్టిసారించే అవకాశం ఉందన్నారు. అయితే, ఈ పునర్విభజన ఏ ప్రాతిపదికన చేస్తారన్న విషయంపై స్పష్టత లేదన్నారు. లోక్‌సభలో సీట్ల సంఖ్య పెం చాలన్నా, తగ్గించాలన్నా.. మరోమారు రాజ్యాంగ సవరణ జరగాల్సి ఉందన్నారు. ఈ పునర్విభజన ఏ విధంగా జరిగినా అందులో జనాభా సంఖ్య మాత్రం ప్రధాన ప్రాతిపదికంగా ఉంటుందనేది బహిరంగ రహస్యమన్నారు. దీనివల్ల దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోయే ఆస్కారం ఉందన్నారు. గడిచిన 50 యేళ్ళుగా విద్య, వైద్యం, కుటుంబ నియంత్రణ వంటి అంశాలపై తమిళనాడు వంటి దక్షిణాది రాష్ట్రాలు రూ.కోట్లు



వెచ్చించి, విజయం సాధించాయన్నారు. ఇప్పుడది దక్షిణాది రాష్ట్రాలకు అపార మైన నష్టాన్ని చేకూర్చుతుందన్నారు. ఇప్పటికే ఒక రాష్ట్రంలో 80 లోక్‌సభ సీట్లుంటే ఇతర రాష్ట్రాల కంటే ఆ రాష్ట్రం ఎంతో శక్తివంతంగా ఉంటుందన్నారు. పునర్విభజన వల్ల ఈ సీట్ల సంఖ్య మరింత పెరుగుతుందన్నారు. దక్షిణాది రాష్ట్రాలతో పోల్చితే యూపీ లేదా బీహార్ వంటి రాష్ట్రాల్లో సీట్ల సంఖ్య పెరిగితే దీన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ సహించజాలమన్నారు. కొత్తగా నిర్మించిన పార్లమెంట్ భవనాన్ని 888 మంది ఎంపీలు కూర్చొనేలా కేంద్ర తీర్చిదిద్దడం వెనుక దీర్ఘకాలిక ప్రణాళికలో భాగంగా తెలుస్తుందన్నారు. ఒకవేళ దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి హాని కలగకుండా ఇతర రాష్ట్రాలకు మేలు చేకూర్చేలా పునర్విభజన చేసినప్పటికీ దాన్ని కూడా అంగీకరించలేమన్నారు. ఎంపీల సంఖ్య పెంచుకుని వారిని అలంకార బొమ్మలుగా కూర్చోబెట్టడం వల్ల కలిగే ప్రయోజనం ఏమిటని ప్రశ్నించారు. లోక్‌సభ, శాసనసభ సభ్యుల సంఖ్య తక్కువ అనేది ప్రజాసమస్య కాదన్నారు. దానికంటే అనేక సమస్యలు సమాజంలో ఉన్నాయని, వీటి పరిష్కారం కోసం పాలకులు దృష్టిసారించాని కోరారు. ప్రజలు పన్నుల రూపంలో చెల్లించే సొమ్మును లక్షల కోట్ల రూపాయలను ఎంపీల జీతభత్యాలకు, ఇతర సౌకర్యాలకు ఖర్చు చేస్తున్నారని గుర్తు చేశారు. ఇలాంటి అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకుని 1971 జనాభా లెక్కల ప్రకారం చేపట్టిన ఎంపీల సీట్ల సంఖ్యలో ఎలాంటి మార్పులు లేకుండా యధాతథంగా ఉంచాలన్నారు. అలాకుండా తాజా జనాభా లెక్కల ప్రకారం లోక్‌సభ సీట్ల సంఖ్య పునర్విభజించి, ఒకటి రెండు రాష్ట్రాల్లో వచ్చిన సీట్ల సంఖ్యతో అధికారాన్ని చెలాయించాలని చూస్తే మాత్రం రాష్ట్రంలోని అన్ని పార్టీలతో కలిసి తాము పోరాటం చేస్తామని విజయ్ విడుదల చేసిన ప్రకటనలో స్పష్టం చేశారు.

# డీలిమిటేషన్‌తో పంజాబ్, హర్యానా రాష్ట్రాలకు నష్టం

**న్యూఢిల్లీ:** లోక్‌సభ సీట్ల గురించి డీలిమిటేషన్ చేపట్టనున్న నేపథ్యంలో ఆ ప్రక్రియపై పలు రాష్ట్రాలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి. తాజాగా కాంగ్రెస్ నేత, చండీఘడ్ ఎంపీ మనీష్ తివారీ కీలక ఆరోపణలు చేశారు. డీలిమిటేషన్‌తో పంజాబ్, హర్యానా రాష్ట్రాలు.. లోక్‌సభ సీట్లను కోల్పోనున్నట్లు తెలిపారు. ఒకవేళ జనాభా ఆధారంగా కొత్తగా లోక్‌సభ స్థానాలను విభజిస్తే, అప్పుడు పంజాబ్, హర్యానా రాష్ట్రాలకు నష్టం జరగనున్నట్లు ఆయన వెల్లడించారు. తాజా జనాభా లెక్కల్ని పరిగణలోకి తీసుకుంటే, దక్షిణాది రాష్ట్రాలే కాదు.. ఉత్తరాదిలోని పంజాబ్, హర్యానా రాష్ట్రాలు సీట్లు కోల్పోతాయని పేర్కొన్నారు. ప్రస్తుతం పంజాబ్‌లో 13, హర్యానాలో 10 లోక్‌సభ సీట్లు ఉన్నాయి. ఒకవేళ కొత్తగా



డీలిమిటేషన్ చేపడితే, అప్పుడు ఆ సీట్ల సంఖ్య 18కి తగ్గిపోతుందని మనీష్ తివారీ తెలిపారు. అయితే జనాభా నియంత్రణ లేని సెంట్రల్ ఇండియా రాష్ట్రాలు మాత్రమే కొత్త డీలిమిటేషన్ ప్రక్రియతో లాభం పొందుతాయని ఆయన పేర్కొన్నారు. పార్లమెంటరీ సీట్ల సంఖ్య తగ్గితే అప్పుడు పరిస్థితి గందరగోళంగా ఉంటుందన్నారు. ఉత్తరాది రాష్ట్రాల్లోనూ సీట్ల పంపకం ఎలా జరుగుతుందో చెప్పడం కష్టమే అన్నారు. పంజాబ్, హర్యానా, హిమాచల్, జమ్మూకశ్మీర్ రాష్ట్రాలు డీలిమిటేషన్‌ను అంగీకరిస్తాయా లేదా అన్న అంశం డౌట్‌గా ఉందన్నారు. డీలిమిటేషన్‌ను కొత్త ఫార్ములా కనుగొనాలని, లేదంటే ఆ ప్రక్రియను నిలిపివేయాలని మనీష్ తివారీ అభిప్రాయపడ్డారు. 1971 జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ చేపట్టాలని ఇటీవల తమిళనాడు సీఎం స్టాలిన్ చేసిన అభ్యర్థనకు చెందిన వార్తను తన ఎక్స్ అకౌంట్‌లో పోస్టు చేశారాయన.

# ముంబైలో టెస్లా తొలి షోరూమ్

ఎలక్ట్రిక్ కార్ల తయారీ దిగ్గజం టెస్లా భారత్‌లో అడుగుపెడుతున్న విషయం తెలిసిందే. తన తొలి షోరూమ్‌ను దేశ ఆర్థిక రాజధాని ముంబైలో ఏర్పాటు చేయనుంది. ఇందుకోసం ముంబై నడిబొడ్డున బాంద్రా కుర్లా కాంప్లెక్స్ (బీకేసీ) బిజినెస్ డిస్ట్రిక్ట్‌లో 4,000 చదరపు అడుగుల స్థలాన్ని అద్దెకు తీసుకున్నట్లు సంబంధిత వర్గాలు బుధవారం వెల్లడించాయి. సీఆర్ఈ మ్యాట్రిక్స్ వివరాల ప్రకారం.. పార్కింగ్ సౌకర్యాలుగల ఈ షోరూమ్ స్పేస్‌కుగాను కంపెనీ ప్రమోటర్, బిలియనీర్ ఎలాన్ మస్క్ నెలకు రూ.35 లక్షల అద్దె చెల్లించనున్నారు. అద్దె ఏడాదికి 5 శాతం పెంపు ప్రాతిపదికన ఐదేళ్ల కాలానికి యూనివ్‌కో ప్రాపర్టీస్ నుంచి లీజుకి తీసుకుంది. ఈ ప్రాపర్టీ గ్రౌండ్ ఫ్లోర్ దేశీయంగా ఏర్పాటైన తొలి యాపిల్ స్టోర్‌కు దగ్గరగా ఉంటుంది. రెంటల్ అగ్రిమెంట్ ఫిబ్రవరి 27న రిజిస్టరైంది. రూ.2.11 కోట్లు సెక్యూరిటీ డిపాజిట్‌గా కూడా టెస్లా జమ చేసింది. ఎలన్ మస్క్ సారధ్యంలోని టెస్లా భారత మార్కెట్‌లోకి అడుగుపెట్టేందుకు ఎంతోకాలంగా ప్రయత్నాలు చేస్తున్న విషయం తెలిసిందే. భారత్ విధించే దిగుమతి సుంకాలు తమకు అడ్డంకిగా మారాయని టెస్లా గతంలోనే పేర్కొంది. అయితే, భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇటీవలే అమెరికాలో పర్యటించిన విషయం తెలిసిందే. రెండు రోజుల పర్యటనలో భాగంగా టెస్లా బాస్ ఎలాన్ మస్క్ తో భేటీ అయ్యారు. ఆ భేటీలో వాణిజ్య అంశాలపై చర్చించినట్లు తెలిసింది. ఇందులో భాగంగా టెస్లా భారత్‌లో ప్రవేశానికి సంబంధించిన కీలక అంశాలను కూడా ఇరువురూ




ప్రస్తావించినట్లు సమాచారం. మోదీతో భేటీ అయిన రోజుల వ్యవధిలోనే టెస్లా ఈ చర్యలు చేపట్టడం విశేషం. ఇక భారత్‌లో తొలి రెండు షోరూమ్‌లను ఏర్పాటుకు దేశ రాజధాని ఢిల్లీ, ఆర్థిక రాజధాని ముంబై నగరాలను సంస్థ ఎంపిక చేసింది. ఇటీవలే నియామకాల ప్రక్రియ కూడా చేపట్టింది కస్టమర్ రిలేటెడ్, బ్యాక్‌ఎండ్ జాబ్ సహా 13 ఉద్యోగాల భర్తీకి అభ్యర్థులు కావాలంటూ ప్రకటన ఇటీవలే చేసింది. ఇందులో సర్వీస్ టెక్నీషియన్, సలహాదారు పోస్టులు వంటి వాటికి ఢిల్లీ, ముంబై నగరాల్లో నియామకాలు చేపడుతున్నట్లు తెలిపింది. మిగిలిన పోస్టులకు ఉద్యోగులను

## భారత్‌పై విధిస్తున్న సుంకాల మీద చర్చించేందుకు గోయల్ అమెరికా వెళ్లారు: నిర్మలా సీతారామన్

భారత్‌పై అమెరికా విధిస్తున్న సుంకాల అంశం మీద చర్చించేందుకు కేంద్రమంత్రి పీయూష్ గోయల్ అమెరికా వెళ్లారని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. అమెరికా వాణిజ్య మంత్రిత్వ శాఖతో ఆయన చర్చలు జరుపుతున్నారని వెల్లడించారు. భారత్ ఎగుమతులను దృష్టిలో ఉంచుకొని చర్చలు జరుపుతున్నట్లు తెలిపారు. వ్యాపారవేత్తలు, చార్టెడ్ అకౌంటెంట్లు, న్యాయవాదులు, వివిధ సంఘాల నుండి సలహాలు, సూచనలను తీసుకొని బడ్జెట్‌లో మార్పులు చేర్పులు చేస్తామని స్పష్టం చేశారు. బడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశపెట్టిన తర్వాత గడువు ఉంటుందని, పార్లమెంటు తిరిగి ప్రారంభమయ్యాక ఫైనాన్స్ బిల్లుపై చర్చ జరుగుతుందని గుర్తుచేశారు. ఆ తర్వాతే ఆమోదస్తామని తెలిపారు. అవసరమైన అభిప్రాయాలు, సూచనలు వస్తే సవరణలు చేసి ఆమోదిస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వం రోడ్లు, ఆసుపత్రులు, విమానాశ్రయాలను నిర్మిస్తోందని తెలిపారు. జల్ జీవన్ మిషన్ ద్వారా ఒక్కో ఇంటికి తాగు నీరు అందిస్తున్నట్లు వెల్లడించారు. మనం ఉపయోగించుకునే వాటికే పన్నులు చెల్లిస్తామని తెలిపారు. కారును కొనుగోలు చేసిన వారే పన్నులు చెల్లిస్తారని, కొనుగోలు చేయని వారు పన్ను చెల్లించరని తెలిపారు. రోడ్డును వినియోగించుకున్న వారే టోల్ ట్యాక్స్ చెల్లిస్తారని తెలిపారు. ఉపయోగించుకునే వాటికి పన్నులు చెల్లిస్తేనే రోడ్లు నిర్మించగలమని అన్నారు

## రెండుసార్లు మిమ్మల్ని సీఎంను చేశా.. అది మర్చిపోకండి

తన వల్లే లాలూ ప్రసాద్ యాదవ్ రాజకీయాల్లో ఎదిగారంటూ బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ చేసిన వ్యాఖ్యలకు కౌంటర్ పడింది. తన వల్లే జేడీయూ ఇవాళ మనుగడలో ఉందని.. నితీశ్ రెండుసార్లు సీఎం కాగలిగారని లాలూ తనయుడు, ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ అన్నారు ..తన వల్లే లాలూ సీఎం కాగలిగారని నితీశ్ అసెంబ్లీలో అన్నారు. కానీ, ఒకసారి ఆయన గతం గుర్తు తెచ్చుకోవాలి. ఆయన(నితీశ్) కంటే ముందే నా తండ్రి రెండుసార్లు ఎమ్మెల్యే, ఒకసారి ఎంపీగా నెగ్గారు. ఎంతో మందిని ప్రధానులుగా చేయడంలో నా తండ్రిదే కీలక పాత్ర.



అంతేకాదు.. నితీశ్ కుమార్ రెండుసార్లు సీఎం కావడంలో నేను ముఖ్యపాత్ర పోషించా. ఆయన పార్టీని కాపాడా.. ఈ సంగతులేవీ మరిచిపోవద్దు " అని పాట్నాలో జరిగిన ఓ ర్యాలీలో నితీశ్‌ను ఉద్దేశించి తేజస్వి యాదవ్ అన్నారు. 2015 ఎన్నికల్లో ఆర్జేడీ 80 సీట్లు నెగ్గి అతిపెద్ద పార్టీగా అవతరించింది. నితీశ్ సారథ్యంలో జేడీ(యూ) 71 సీట్లు మాత్రమే గెల్చుకుంది. అయితే మహాఘట్‌బంధన్ కూటమిలో భాగంగా.. ముఖ్యమంత్రి పదవిని ఆర్జేడీ త్యాగం చేసింది. 2022లో బీజేపీకి కటీఫ్ చెప్పి మళ్లీ మహాఘట్‌బంధన్‌లో చేరి.. సీఎం పదవిని చేపట్టారు. ఈ రెండు సందర్భాల్లోనూ డిప్యూటీ సీఎంగా తేజస్వి యాదవ్ ఉన్నారు. అయితే ఈ బంధం ఏడాదిపాటే కొనసాగింది. 2024లో తిరిగి బీజేపీతో నితీశ్ జట్టు కట్టారు.

నితీశ్ ఏమన్నారంటే..

బీహార్ అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా.. మంగళవారం తన ప్రసంగాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నించిన తేజస్విపై సీఎం నితీశ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. గతంలో బిహార్‌లో అభివృద్ధి ఏమీ జరగలేదని, తన హయాంలోనే జరిగిందన్నారు. ఈ సందర్భంగా తన వల్లే లాలూ ప్రసాద్ యాదవ్ రాజకీయాల్లో ఎదిగారని వ్యాఖ్యానించారు. "గతంలో బిహార్‌లో పరిస్థితి ఎలా ఉండేదో గుర్తుందా? సాయంత్రం అయ్యిందంటే ఎవ్వరూ బయటకు వచ్చేవారు కాదు. అప్పుడు నువ్వు చిన్నపిల్లాడివి. ఒకసారి వెళ్లి ప్రజలను అడుగు. మీ నాన్న ఈ స్థాయిలో ఉన్నాడంటే అది నా వల్లే. లాలూకు ఎందుకు అండగా నిలుస్తున్నారని మీ సొంత మనుషులే అడిగారు. అయినప్పటికీ.. మద్దతు ఇచ్చా' అని నితీశ్ అన్నారు.

## 45 రోజుల్లో రూ. 30 కోట్ల లాభం



**లక్నో :** మహాకుంభమేళా చాలా మంది రాతల్ని మార్చేసింది. ఆన్ లైన్ లో వైరల్ అయిన మోనాలిసా భోంస్లే మాత్రమే కాదు.. ఇలా బయటకు తెలియని చాలా మంది సూపర్ స్టార్లు అయ్యారు. కోట్లకు కోట్లు సంపాదించుకున్నారు. అలాంటి వారిలో ఒకరు బోటు యజమని. ఆయన నెరన్నరలో ఏకంగా ముప్పై కోట్ల రూపాయలు సంపాదించారు. ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన మహా కుంభమేళా సందర్భంగా జరిగిన భారీ ఆర్థిక కార్యకలాపాలను ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ వివరించారు. వివిధ రంగాలలో 3 లక్షల కోట్ల లావాదేవీలు జరిగాయన్నారు. పడవ నడిపే కుటుంబం ఎంత సంపాదించిందో యోగి ఆదిత్యనాథ్ వివరించారు. 130 పడవలను నిర్వహిస్తున్న ఒక కుటుంబం 45 రోజుల్లో రూ. 30 కోట్ల లాభం ఆర్జించిందని, ప్రతి పడవ రోజుకు యాభైవేలకుపైగా సంపాదించారని తెలిపారు. 45 రోజుల్ వారు 30 కోట్లు లాభం పొందారు... అంటే ప్రతి పడవ రూ. 23 లక్షలు సంపాదించిందని సీఎం తెలిపారు. మహా కుంభ్‌కు ప్రభుత్వం రూ.7,500 కోట్లు పెట్టుబడి పెట్టింది. పన్నుల రూపంలో అంత కంటే ఎక్కువగా వచ్చాయని సీఎం తెలిపారు. మహా కుంభ్ ద్వారా మౌలిక సదుపాయాలను పెద్ద ఎత్తున కల్పించామని 14 ఫ్లైఓవర్లు, తొమ్మిది అండర్‌పాస్‌లు ,12 కారిడార్లు నిర్మించామన్నారు. భారత జీడీపీ వృద్ధికి ఇవన్నీ ఉపయోగపడతాయన్నారు. అయితే మహాకుంభ్‌లో జరిగిన ఖర్చు ఎక్కువగా ఆహారం, నిత్యావసరాలు, పడవ ప్రయాణాలు, స్థానిక కొనుగోళ్లు, నమోదుకాని చిన్న వ్యాపారాల ద్వారా జరిగిందని నిపుణులు చెబుతున్నారు. వీటి ద్వారా జీఎస్టీ రాదని అంటున్నారు. ప్రభుత్వానికి వచ్చిన ఆదాయం సంగతి క్కన పెడితే ఆహారం, నిత్యావసరాలు, పడవ ప్రయాణాలు, స్థానిక కొనుగోళ్లు, నమోదుకాని చిన్న వ్యాపారాలను చేసుకుంటున్న వారు మాత్రం పెద్ద ఎత్తున లాభపడ్డారని అర్థం చేసుకోవచ్చు. కొన్ని పడవల ద్వారానే కోటీశ్వరుడు అయ్యారంటే.. మిగిలిన వ్యాపారులు కూడా అదే స్థాయిలో సంపాదించి ఉంటారని.. ఎన్నో వేల మంది జీవితాలను మహాకుంభ్ మార్చేసి ఉంటుందని అంటున్నారు.

## జైశంకర్‌పై ఖలిస్థానీ సానుభూతిపరులు దాడికి యత్నం.. ఖండించిన భారత్



**ఢిల్లీ :** లండన్ పర్యటనలో ఉన్న భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ కారుపై ఖలిస్థానీ సానుభూతిపరులు దాడికి యత్నించడం కలకలం రేపుతోంది. అయితే, ఈ దాడిని భారత్ ఖండించింది. భద్రతా లోపంపై విదేశాంగ శాఖ ఆగ్రహం వ్యక్తం చేసింది.
మంత్రి జై శంకర్ బుధవారం రాత్రి లండన్‌లోని ఛారమ్ హౌస్‌లో నిర్వహించిన అధికారిక సమావేశాలకు హాజరయ్యారు. ఈ సమావేశాలు ముగించుకొని బయటకు వచ్చిన సమయంలో ఖలిస్థానీ మద్దతుదారులు ఆయన కారుపై దూసుకువచ్చారు. పలువురు భారత జాతీయ జెండాలను చించే ప్రయత్నం చేశారు. అప్రమత్తమైన లండన్ పోలీసులు వారిని అడ్డుకున్నారు. కారువైపు దూసుకొచ్చిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అయితే ఈ ఘటనపై భారత్ ఆగ్రహం వ్యక్తం చేసింది. వేర్పాటువాదులు, తీవ్రవాదుల రెచ్చగొట్టే చర్యలను, ప్రజాస్వామ్య స్వేచ్ఛ దుర్వినియోగం కావడాన్ని మేం త్రీవంగా ఖండిస్తున్నాము. ఇలాంటి సందర్భాల్లో ఆతిథ్య దేశం వారి దౌత్యపరమైన బాధ్యతలను పూర్తిగా నెరవేర్చాలి. ఈ విషయంలో తగిన చర్యలు తీసుకుంటుందని మేం ఆశిస్తున్నాం' అని ప్రకటనలో పేర్కొంది.

## ఉదయనిధిపై కొత్త కేసులు నమోదు చేయొద్దు





డీఎంకే నేత, తమిళనాడు డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్‌కు సుప్రీంకోర్టు ఊరట కల్పించింది. సనాతన ధర్మంపై ఆయన చేసిన వ్యాఖ్యలకు గానూ కొత్త కేసులు ఏవీ నమోదు చేయొద్దని సర్వోన్నత న్యాయస్థానం తాజాగా ఆదేశాలు జారీ చేసింది. కాగా, 'సనాతన ధర్మం'పై ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపిన విషయం తెలిసిందే. ఆయన వ్యాఖ్యలపై హిందూ సంఘాలు, పలువురు తీవ్రంగా తప్పుపట్టారు. ఇక ఆయన వ్యాఖ్యలపై దేశావ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో అనేక ఎఫ్ఐఆర్‌లు కూడా నమోదయ్యాయి. తాజాగా బీహార్‌లో ఇదే అంశంపై మరో కేసు నమోదైంది. దీంతో ఉదయనిధి స్టాలిన్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వివిధ రాష్ట్రాల్లో తనపై నమోదైన బహుళ ఎఫ్ఐఆర్‌లను ఏకీకృతం చేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్‌కుమార్‌లతో కూడిన ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది. సనాతన ధర్మం అంశంలో కోర్టు అనుమతి లేకుండా ఉదయనిధి స్టాలిన్‌పై కొత్త కేసులు ఏవీ నమోదు చేయొద్దని ఆదేశించింది. 2023లో చెన్నైలో జరిగిన ఓ కార్యక్రమంలో ఉదయనిధి స్టాలిన్ మాట్లాడుతూ.. "సనాతన ధర్మం' డెంగీ, మలేరియా లాంటిది. దాన్ని నిర్మూలించాలి' అంటూ వ్యాఖ్యానించారు. దీంతో స్టాలిన్ వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేగాయి. ఈ వ్యాఖ్యలపై పలువురు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అయితే, ఉదయనిధి మాత్రం తన వ్యాఖ్యలకు కట్టుబడే ఉన్నానని.. ఈ విషయంలో క్షమాపణలు చెప్పేదే లేదని తెగేసి చెప్పారు.

# 'మేం త్వరలో బీజేపీకి మరో గిఫ్ట్ ఇస్తాం'

-మొదటిపేజీ తరువాయి

' మేం బీజేపీకి ఎన్నో గిఫ్టులు ఇచ్చాం. బీజేపీ, బీఆర్ఎస్ కలిసి రంజాన్ గిఫ్ట్ ఇచ్చయా?, మేం కూడా బీజేపీకి త్వరలోనే మరో గిఫ్ట్ ఇస్తాం. బీజేపీ, బీఆర్ఎస్ మధ్య ఒప్పందాలు బయటకి వస్తున్నాయి. గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో ఓటర్ల తీర్పును గౌరవిస్తున్నాం. నరేందర్ రెడ్డికి ఓటేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. క్రియాశీలకంగా పని చేసిన కార్యకర్తలకు ధన్యవాదాలు. కాంగ్రెస్ అభ్యర్థిని ఓడగొట్టేందుకు బీఆర్ఎస్ బీజేపీ చీకటి ఒప్పందం చేసుకున్నాయి. బీజేపీ, బీఆర్ఎస్ ల ఫెవికాల్ బంధం గట్టిగా చేసేందుకు చేసిన కృషి అందరూ చూశారు. బీఆర్ఎస్ తమ అభ్యర్థిని ఎందుకు నిలబెట్టలేదు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రవీందర్ సింగ్ కి వచ్చిన ఓట్లు ఎన్ని?, తనకి బీఆర్ఎస్ సంపూర్ణ సహకారం ఇచ్చిందని రవీందర్ సింగ్



అన్నాడు. బీజేపీకి తోడుగా బీఆర్ఎస్ నిలబడింది' అని శ్రీధర్ బాబు విమర్శించారు.
బీజేపీ, బీఆర్ఎస్ కలవడమనేది వారి పతనానికి తొలి అడుగు అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీని గెలిపించుకోవడానికి బీఆర్ఎస్ బాగా శ్రమించిందని విమర్శించారు. బీజేపీ, బీఆర్ఎస్ కలిసి తమకు ఎమ్మెల్సీ ఎన్నికల రూపంలో రంజాన్ గిఫ్టు ఇచ్చిందని భావిస్తే, త్వరలో తామూ ఇస్తామని వ్యాఖ్యానించారు. గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్దతిచ్చిన రవీందర్ సింగ్‌కు వచ్చిన ఓట్లు ఆయనకు వ్యక్తిగతంగా వచ్చినవే అన్నారు.

**రెండు పార్టీలు కలిసి ఓడించాయి: పొన్నం ప్రభాకర్**

బీజేపీ, బీఆర్ఎస్ కలిసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఓడించాయని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. అభ్యర్థిని పెట్టకుండా బీఆర్ఎస్... బీజేపీతో కుమ్మక్కైందని మండిపడ్డారు. కేటీఆర్, హరీశ్ రావు నియోజకవర్గాల్లో జరిగిన ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వారు ఎవరికి ఓటేశారో చెప్పాలని నిలదీశారు. ఈ ఓటమిని తాము సమీక్షించుకుంటామని అన్నారు.

# 'సేవ్ తెలంగాణ - సపోర్ట్ బీజేపీ మా నినాదం'

**హైదరాబాద్:** ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీని తెలంగాణ ప్రజలు ఆదరిస్తున్నారని, అందుకు ఈ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలే నిదర్శనమన్నారు కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి. ఎమ్మెల్సీ ఎన్నికల విజయం.. తెలంగాణ సమాజానికి అంకితమన్న కిషన్ రెడ్డి.. ఈ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు.
'పదేళ్లు అధికారంలో ఉంటామంటున్న కాంగ్రెస్ కు ఈ ఎన్నికల్లో కర్రకాల్చి వాత పెట్టారు. మా సంస్థాగత ఎన్నికలు కూడా పూర్తి కావొచ్చాయి. రానున్న రెండు నెలల్లో అన్ని కమిటీలు పూర్తి చేసుకుంటాం. రాష్ట్రంలో పూర్తి బలోపేతం దిశగా పని చేస్తాం. అసెంబ్లీలో ఈ ప్రభుత్వాన్ని ప్రజల తరపున అడుగడుగునా ప్రశ్నిస్తాం. తెలంగాణ ప్రజల గుండె చప్పుడు శాసన సభ, శాసన మండలిలో వినిపిస్తాం. త్రిశూలం మాదిరి మండలిలో ముగ్గురు సభ్యులు బీజేపీకి ఉన్నారు . కార్యకర్తల మీద కేసులు, కుట్రలు చేసినా బీజేపీ గెలిచింది. ఈ విజయంతో మేమేమి అతి ఉత్సాహం చూపించడం లేదు, మా బాధ్యత మరింత పెరిగింది.
ఈ ప్రభుత్వం మీద మరింత పోరాడాలని, ప్రశ్నించాలని బాధ్యత పెట్టారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటం చేస్తాం. రాష్ట్రంలో వ డబుల్ ఇంజిన్ సర్కారు రావాల్సిన అవసరం ఉంది బీజేపీ బలపడి తెలంగాణను రక్షించాలి. సేవ్ తెలంగాణ - సపోర్ట్ బీజేపీ మా నినాదం. రెఫరెండం అని ఎవరు అన్నారో వాళ్లే ఆత్మ పరిశీలన చేసుకోవాలి. తెలంగాణ ప్రజల మద్దతు, ఉపాధ్యాయులు, గ్రాడ్యుయేట్ల, ఉద్యమకారుల సపోర్టుతో



గెలిచాం.
ఆ రెండు బీఆర్ఎస్ కాంగ్రెస్సే కలిసాయి కానీ మేము ఎప్పుడు ఎవరిని కలవలేదు. ఎవరిని కలిసే ప్రసక్తే కూడా లేదు. సమస్యలపై ఎవరితోనైనా చర్చించేందుకు సిద్ధంగా ఉన్నాం . పనికిమాలిన ఆరోపణలు చేస్తే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎలాంటి తీర్పు వచ్చిందో అదే రిపీట్ అవుద్ది. కాంగ్రెస్ అధికారంలో ఉన్న మూడు రాష్ట్రాల్లో ఓడించి తీరుతాం. ఖమ్మం, వరంగల్, నల్గొండ ఉమ్మడి జిల్లాల్లో పార్టీని బలోపేతం చేయడమే మా నెక్స్ట్ టార్గెట్' అని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

**రేవంత్‌ను ఎవరూ పట్టించుకోవడం లేదు..**
**ఇది చెంప పెట్టులాంటి తీర్పు**

తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ గెలుపుపై కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర చీఫ్ కిషన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ ఎన్నికలతో పాలక పక్షంపై ఉన్న ప్రజా వ్యతిరేకత బయటపడిందని, తెలంగాణ ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ రావడం ఖాయమని అన్నారాయన.
కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ గెలుపు సాధారణ విషయమేమీ కాదు. ఇది బీజేపీ సాధించిన సమిష్టి విజయం. తెలంగాణలో పాలకులు మారినా.. మార్పు రాలేదు. గత పార్లమెంట్ ఎన్నికల్లో 37 శాతం మంది బీజేపీని ఆదరించారు. ఇప్పుడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో మేధావులు, విద్యావంతులు బీజేపీకి అండగా నిలిచారు. .. కాంగ్రెస్‌కు, రేవంత్‌కు చెంప పెట్టులాంటి తీర్పు ఇచ్చారు. రేవంత్‌ను ఎవరూ పట్టించుకోవడం లేదు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజా వ్యతిరేకత అర్థమైంది. తెలంగాణ ప్రజలు బీజేపీ ప్రత్యామ్నాయంగా చూస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ రావడం పక్కా" అని అన్నారాయన.
ఇక పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపొందిన అంజిరెడ్డి సాక్షితో మాట్లాడుతూ.. ఈ విజయం బీజేపీ కార్యకర్తలందరిదని అన్నారు. కిషన్ రెడ్డి, సంజయ్ తో పాటు, అందరి సహకారంతో ఈ విజయం సాధించాం. మేము ఊహించినట్టే విజయం దక్కింది. మండలిలో ఉద్యోగుల సమస్యలపై గళం విప్పుతా" అని అన్నారు.
ఇది బీజేపీ కార్యకర్తల విజయం. కాంగ్రెస్ ప్రభుత్వానికి, పార్టీకి చెంపపెట్టు ఈ విజయం. తెలంగాణాలో బీజేపీ బలపడుతుందనేందుకు ఈ ఎమ్మెల్సీ ఎన్నికల విజయాలు నిదర్శనం. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపైనా ఈ విజయం ప్రభావం తప్పకుండా ఉంటుంది అని అన్నారు.

# వ్యూహాల్లో కిషన్... మండలి ఎన్నికల్లో స్వీప్

**హైదరాబాద్ :** ఎవరైనా గట్టిగా కొడతారు.. లేకపోతే గురి చూసి కొడతారు.. ఈయనేంట్రా పద్ధతిగా అంటు కట్టినట్లుగా కొట్టాడు" అని ఓ సినిమాలో డైలాగ్ ఉంటుంది. ఇది ప్రస్తుత తెలంగాణ రాజకీయాలలో తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి సరిగ్గా సరిపోతుంది. తెలంగాణలో జరిగిన మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు బీజేపీ గెల్చుకుంది. అభ్యర్థుల ఎంపిక నుంచి.. పోలింగ్ లో ఓట్లు వేయించుకునే వ్యూహం వరకూ తనదైన వ్యూహాలతో నడిపించిన కిషన్ రెడ్డి సైలెంట్ గా కాంగ్రెస్ పార్టీని చావు దెబ్బకొట్టారు. అధికారంలో ఉన్న పార్టీ నుంచి పట్టభద్రుల ఎమ్మెల్సీని గెలుచుకోవడం అంటే చిన్న విషయం కాదు. కానీ ఉత్తర తెలంగాణలోని నాలుగు జిల్లాల్లో బీజేపీని బలోపేతం చేయడమే కాదు... సానుభూతి పరుల్ని ఓటర్లుగా మార్చే వ్యూహంలో కిషన్ రెడ్డి తనదైన నాయకత్వాన్ని చూపించారు. తెలంగాణలో బీజేపీకి ప్రజల మద్దతు పూర్తి స్థాయిలో లభిస్తోందని దాన్ని ఓట్లుగా మార్చుకునే మెకానిజాన్ని కిషన్ రెడ్డి ఓ ప్లాన్ ప్రకారం ఏర్పాటు చేసుకుంటూ పోయారు. ఎమ్మెల్సీ ఎన్నికలు వస్తాయని తెలిసిన వెంటనే.. కార్యాచరణ ప్రారంభించారు. పట్టభద్రుల నియోజకవర్గం నాలుగు ఉత్తర తెలంగాణ ఉమ్మడి జిల్లాల్లో ఉంటుంది. అంటే టీచర్స్ నియోజవర్గాలు రెండింటిని కలుపుకుంటే 13 జిల్లా, 42 అసెంబ్లీ స్థానాలు, 270 మండలాలు, ఆరు లోక్ సభ నియోజకవర్గాల పరిధిలో ఈ ఎన్నికలు జరిగాయి. అన్ని చోట్లా ప్రతి గ్రాడ్యుయేట్, టీచర్ ఓటర్‌ను చేరేలా పకడ్బందీ ప్రచార ప్రణాళికను .. ప్రతి ఒక్క ఓటర్‌ను మూడు, నాలుగు సార్లు కలిసేలా ఓ వ్యవస్థను ఏర్పాటు చేసి కిషన్ రెడ్డి ప్రచారం చేశారు. ఈ వ్యూహాన్ని కాంగ్రెస్ అర్థం చేసుకోలేకపోయింది.. ఛేధించలేకపోయిందని.. ఫలితాలను బట్టి అర్థమవుతోంది. టీచర్స్ నియోజకవర్గంలో తొలి ప్రాధాన్యత ఓట్లతోనే కొమురయ్య గెలిచారు. పట్టబద్రుల నియోజకవర్గంలో అత్యంత హోరాహోరీగా జరిగినా ఓట్లు చీల్చే వ్యూహాలను కాంగ్రెస్ పార్టీ పాటించినా బీజేపీ విజయాన్ని ఆపలేకపోయారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు మరోసారి తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన కిషన్ రెడ్డికి .. ఆ ఎన్నికలను ఎదుర్కొనే విషయంలో సమయం సరిపోలేదు. ఓ వైపు కేంద్ర మంత్రిగా ఈశాన్య రాష్ట్రాల గురించి పట్టించుకుంటూనే తెలంగాణలో ఎన్నికలు ఎదుర్కోవాల్సి వచ్చింది. అయిపప్పటికీ.. పార్టీ ఒక్క అసెంబ్లీ




స్థానం నుంచి ఎనిమిది అసెంబ్లీ స్థానాలకు చేరింది. ఓటు బ్యాంక్ 14 శాతానికి చేరింది. అంతకు ముందు ఈ ఓటు బ్యాంక్ ఆరు శాతం వరకే ఉండేది. ఈ ఉత్సాహంతో కిషన్ రెడ్డి పార్లమెంట్ ఎన్నికలపై గురి పెట్టారు. ఐదు నెలల్లోనే పార్టీని ఆయన బలోపేతం చేశారు. మోదీ చరిష్మాను ఉపయోగించుకుని .. లోక్ సభ ఎన్నికల్లో గరిష్టంగా సీట్లు తీసుకురావడంలో సక్సెస్ అయ్యారు. ఎనిమిది పార్లమెంట్ సీట్లలో బీజేపీ తిరుగులేని విజయం సాధించింది. రెండు, మూడు చోట్ల మినహా అన్ని చోట్ల రెండో స్థానంలో నిలిచింది. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఓటు బ్యాంక్ 35 శాతానికి పెరిగింది. అంటే అధికార కాంగ్రెస్ పార్టీతో సమానంగా ఉంది. లోక్ సభ ఎన్నికల్లో అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా వచ్చిన మెజార్టీలు చూస్తే.. 40 స్థానాల్లో బీజేపీ ఆధిక్యం లభించింది. ఆ తర్వాత ఇక వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన అవసరం లేకుండా పోయింది. భారతీయ జనతా పార్టీలో కింది స్థాయి నుంచి ఎదిగిన నేత కిషన్ రెడ్డి. ఆయనకు పార్టీ భావజాలంపై, విధానాలపై పూర్తి స్థాయిలో అవగాహన ఉంటుంది. ఏ మాత్రం పార్టీ లైన్ దాటరు. ఇప్పటి వరకూ ఆయన వివాదాస్పదంగా చేసిన ఒక్క ప్రకటన ఉండదు. అలాగని పార్టీ విధానాలను బలంగా చెప్పలేదన్న అభిప్రాయం కూడా ఉండదు. బీజేపీ ఐడియాలజీని ఎంత బలంగా చెబుతారంటే..ఆయన మాటల్ని ఎవరూ వివాదాస్పదం చేయలేరు. అలాంటి రాజకీయంతోనే బీజేపీని బలోపేతం చేస్తూ వస్తున్నారు. ఇతర నేతలపై పరుషంగా మాట్లాడితేనో.. తిట్లందుకుంటేనో వార్తల్లో ఉంటామని.. దాని వల్ల పార్టీకి నష్టం జరుగుతుంది. అందుకే ఎప్పుడు అలాంటి రాజకీయం చేయరు. కానీ రాజకీయంగా ఎప్పుడూ పార్టీ విధానాలు, భావజాలం విషయంలో రాజీపడరు. తెలంగాణ బీజేపీకి అలాంటి పునాదులు వేసిన కిషన్ రెడ్డి .. ఇప్పుడు విజయాల పరంపరంలోనూ కీలక పాత్ర పోషిస్తున్నారు. తెలంగాణలో పార్టీని బలోపేతం చేయడంలో కిషన్ రెడ్డి స్టైల్ ను జాతీయ నాయకత్వాన్ని కూడా ఆకర్షించింది. అందుకే పార్టీ పరంగా అయినా పాలన పరంగా అయినా కీలకమైన బాధ్యతల్ని అప్పగిస్తూ వస్తున్నారు. మొదటగా కేంద్ర సహాయ మంత్రిగా ప్రమాణ చేశారు కానీ కొద్ది కాలానికే ఆయనకు కేబినెట్ మంత్రిగా ప్రమోషన్ లభించింది.
ఐదుగురు సహాయ మంత్రులు కిషన్ రెడ్డి శాఖలను చూసేందుకు ఉండేవారు. వెంటనే మరోసారి మోదీ కేబినెట్ లో చోటు దక్కించుకున్నారు. కిషన్ రెడ్డి పనితీరుపై నమ్మకంతోనే కేంద్రమంత్రిగా ఉంటూనే తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా కూడా కొనసాగించారు. మామూలుగా అయితే కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే.. పార్టీ పరమైన బాధ్యతల నుంచి విముక్తి చేస్తారు. రెండింటికి న్యాయం చేయలేరని అనుకుంటారు. కానీ కిషన్ రెడ్డి పనితీరుపై కేంద్ర పెద్దలకు ఉన్న నమ్మకం వల్ల ఆయనను కొనసాగించారు. గతంలో అమిత్ షా మాత్రమే జాతీయ అధ్యక్షుడిగా, కేంద్ర మంత్రిగా కొనసాగారు. ప్రధాని మోదీతో కలిసి కింది స్థాయి నుంచి కలిసి పని చేశారు కిషన్ రెడ్డి. ఆయన నిజాయితీ, కష్టపడే తర్వాత మోదీకి బాగా తెలుసు. జాతీయ నాయకత్వం మద్దతుతో కిషన్ రెడ్డి తెలంగాణలో బీజేపీని బలోపేతం చేస్తున్నారు. కిషన్ రెడ్డి దశాబ్దాల రాజకీయంలో అధికారంలో పదవులు చేపట్టింది చాలా తక్కువ. పార్టీ కార్యకర్త, పార్టీ నేతగానే ఎక్కువగా పని చేస్తూ వచ్చారు. తెలంగాణలో పార్టీ బలోపేతం వెనుక కిషన్ రెడ్డి వేసిన పునాదులే కీలకం. ఇప్పుడు ఆయనే తెలంగాణలో బీజేపీని అజేయశక్తిగా మారుస్తున్నారు. ఇప్పటికిప్పుడు అసెంబ్లీ ఎన్నికలు జరిగితే.. బీజేపీదే విజయం అన్నంతగా తెచ్చారు. ఇప్పుడు బీజేపీ ఎదురుచూస్తోంది.. పోరాడుతోంది.. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో విజయం కోసమే. ఈ విజయం వెనుక కిషన్ రెడ్డి ముద్ర చాలా బలంగా కనిపిస్తుంది. అందులో సందేహం ఉండదు. మొదటి నుంచి కనిపించిన పోటీ

## తెలంగాణ ప్రజలకు ధన్యవాదాలు: ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ :** తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలపై దేశ ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. బీజేపీ అభ్యర్థులను గెలిపించిన తెలంగాణ ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతూ గురువారం ఉదయం ఓ సందేశం విడుదల చేశారాయన. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీని ఆశీర్వదించి గెలిపించిన తెలంగాణ ప్రజలకు ధన్యవాదాలు. కొత్తగా ఎన్నికైన మా అభ్యర్థులకు అభినందనలు. గొప్ప శ్రద్ధతో పని చేసిన పార్టీ కార్యకర్తలను చూసి నేను గర్విస్తున్నా" అని ఎక్స్ పోస్టులో సందేశం ఉంచారాయన.
ఇదిలా ఉంటే.. కరీంనగర్%-%మెదక్%-%నిజామాబాద్%-%ఆదిలాబాద్ జిల్లాల టీచర్స్ ఎమ్మెల్సీగా బీజేపీ అభ్యర్థి మల్క కొమురయ్య గెలిచారు. ఇక.. ఉత్కంఠ భరితంగా సాగిన ఉమ్మడి కరీంనగర్- ఆదిలాబాద్- నిజామాబాద్- మెదక్ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీగా చిన్నమైల్ అంజిరెడ్డి నెగ్గారు. టీచర్స్ ఎమ్మెల్సీగా కొమురయ్య మొదటి ప్రాధాన్యత ఓట్లతోనే గెలవగా, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కౌంటింగ్ మాత్రం ఉత్కంఠ భరితంగా సాగింది. చివరకు.. తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీకి చెందిన అల్ఫోర్స్ నరేందర్‌రెడ్డిపై 5,106 ఓట్ల ఆధిక్యంతో అంజిరెడ్డి జయకేతనం ఎగురవేశారు.

## బీజేపీలో కొత్త ఉత్తేజం..

-మొదటిపేజీ తరువాయి

త్వరలోనే ఎమ్మెల్యే ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులతో ప్రధాని మోదీతో సమావేశం ఏర్పాటు చేసేందుకు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు సమన్వయం చేస్తున్నారు. కాగా.. ఈరోజు బీజేపీ కార్యాలయంలో రెండు ఎమ్మెల్సీ (టీచర్ ఎమ్మెల్సీ , గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ) లపై గ్రాండ్ గా సంబురాలు చేసుకోనున్నారు. కాగా.. కరీంనగర్-నిజామాబాద్-ఆదిలాబాద్-మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంతో పాటు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాన్ని కూడా బీజేపీ కైవసం చేసుకోవడంతో ఆ పార్టీ నేతల్లో సంబరాలు అంబరాన్నంటాయి. కరీంనగర్-నిజామాబాద్-ఆదిలాబాద్-మెదక్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానంలో బీజేపీ అభ్యర్థి గెలుపొందారు. ఆ పార్టీ బలపరిచిన మల్క కొమరయ్య తొలి ప్రాధాన్యత ఓట్లతో టీచర్స్ ఎమ్మెల్సీగా విజయం సాధించారు. మరోవైపు ఉమ్మడి కరీంనగర్ %-% అదిలాబాద్ %-% నిజామాబాద్ %-% మెదక్ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీగా బీజేపీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీకి చెందిన నరేంద్ర్ రెడ్డిపై 5,106 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. ఈ స్థానానికి మొత్తం 2,52,029 ఓట్లు పోల్ కాగా, 28,686 ఓట్లు చెల్లకుండా పోయాయి. చెల్లుబాటైన 2,23,343 ఓట్లలో గెలుపు కోసం 1,11,672 ఓట్లను కోటా ఓట్లుగా నిర్ధారించారు. మొదటి ప్రాధాన్యత ఓట్లు లెక్కింపు పూర్తయ్యాక బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డికి 75,675 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి 70,565 ఓట్లు, బీఎస్పీ అభ్యర్థికి 60,419 ఓట్లు వచ్చాయి. ఏ అభ్యర్థికీ గెలుపు టార్గెట్ కోటా అయిన 1,11,672 ఓట్లు రాలేదు. మిగిలిన 53 మంది కలిపి 16,684 ఓట్లు పోలయ్యాయి. దీంతో మొదటి ప్రాధాన్య ఓట్లలో ఎవరికీ కోటా ఓటు రాకపోవడంతో రెండో ప్రాధాన్య ఓట్లను లెక్కించారు. రెండో ప్రాధాన్యత ద్వారా బీజేపీ అభ్యర్థికి 98,637 ఓట్లు రాగా.. కాంగ్రెస్ అభ్యర్థికి 93,531 ఓట్లు పోలయ్యాయి. ఈ క్రమంలో బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి 5,106 ఓట్ల తేడాతో విజయం సాధించారు.

**మోదీ అభినందలు**

తెలంగాణలో కొత్తగా ఎన్నికైన బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులు మల్క కొమరయ్య, అంజిరెడ్డిలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అభినందనలు తెలియజేశారు. ఎక్స్ వేదికగా మోదీ స్పందిస్తూ.. "బీజేపీ అభ్యర్థులను గెలిపించిన ప్రజలకు ధన్యవాదలు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్సీ అభ్యర్థులకు అభినందనలు. ప్రజల మధ్య ఉంటూ వారి కోసం ఎంతో శ్రద్ధతో పనిచేస్తున్న బీజేపీ కార్యకర్తలను చూసి నేను చాలా గర్వపడుతున్నాను" అంటూ ప్రధాని మోదీ ట్వీట్ చేశారు.

## ఎస్సీ వర్గీకరణకు గ్రీన్ సిగ్నల్

-మొదటిపేజీ తరువాయి

అందుకే ఎస్సీలకు ఇచ్చిన 15 శాతం రిజర్వేషన్‌ను తిరిగి, కులాల మధ్య విభజించి పంచాలనే డిమాండ్ వినిపించింది. ప్రధానంగా రిజర్వేషన్ ఫలితాలు మాలలు వారు ఎక్కువ అనుభవించారు కాబట్టి, ఎస్సీ కులాలను వర్గీకరణ జరపాలంటూ మాదిగలు పోరాడారు. మందకృష్ణ మాదిగ తెలుగునాట ఆ పోరాటంలో ముందు ఉండి అందరిని నడిపించారు.

**జానారెడ్డితో సీఎం రేవంత్ భేటీ.. కారణం అదేనంటూ చర్చ..**

సీఎం రేవంత్ రెడ్డి.. కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జానారెడ్డి నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా సుమారు అరగంటకు పైగా వీరి మధ్య పలు అంశాలపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది. అయితే జానారెడ్డితో సీఎం రేవంత్ భేటీపై ప్రభుత్వ వర్గాలలో ఆసక్తికర చర్చ నడుస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి.. కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జానారెడ్డి నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా సుమారు అరగంటకు పైగా వీరి మధ్య పలు అంశాలపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది. అయితే జానారెడ్డితో సీఎం రేవంత్ భేటీపై ప్రభుత్వ వర్గాలలో ఆసక్తికర చర్చ నడుస్తోంది. జానారెడ్డిని ప్రభుత్వ ముఖ్య సలహాదారుగా జానారెడ్డిని నియమిస్తారని ప్రచారం జరుగుతోంది. ప్రభుత్వం అడిగితే సలహాలు ఇస్తాననని జానారెడ్డి బుధవారం మీడియాతో తెలిపారు. దీంతో వీరి భేటీపై అంతా ఆసక్తిగా చర్చించుకుంటున్నారు. జానారెడ్డి వ్యాఖ్యల వల్లే.. ముఖ్య సలహాదారు పదవి ఆఫర్ చేయడానికి సీఎం వెళ్లారంటూ చర్చించుకుంటున్నారు. త్వరలో కేబినెట్ విస్తరణ ఉంటుందనే ఊహాగానాలతో ఈ భేటీ ప్రాధాన్యతతలను సంతరించుకుంది.

## తెలంగాణ ప్రభుత్వానికి ఎదురు దెబ్బ..



-మొదటిపేజీ తరువాయి

చేశారు. కౌంటర్? దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ.. తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది ధర్మాసనం లగచర్లలో ఫార్మా కంపెనీ ఏర్పాటు నిమిత్తం భూసేకరణ కోసం ప్రభుత్వం నోటిఫికేషన్‌ను జారీ చేసింది. లగచర్లలో ఫార్మా కంపెనీ ఏర్పాటును స్థానిక రైతులు వ్యతిరేకించారు. భూసేకరణపై రైతుల అభిప్రాయం తీసుకునేందుకు కలెక్టర్ లగచర్లకు వెళ్లిన సమయంలో దాడి కూడా జరిగింది. కలెక్టర్ మీద దాడికి సంబంధించి అరెస్టులు కూడా జరిగాయి. ఈ నేపథ్యంలో లగచర్లలో ఫార్మా కంపెనీలను ఏర్పాటు చేయకుండా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ హైకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లను విచారించిన న్యాయస్థానం స్టే విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. నోటిఫికేషన్‌ను రద్దు చేసింది. తదుపరి విచారణను వాయిదా వేసింది. హకీంపేట భూసేకరణ నోటిఫికేషన్‌ను శివకుమార్ అనే వ్యక్తి హైకోర్టులో సవాల్ చేశారు. భూసేకరణ నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని కోరారు. నోటిఫికేషన్‌ను రద్దు చేసేంత వరకు స్టే విధించాలని కోరారు. ప్రభుత్వం గత ఏడాది నవంబర్ 29న భూసేకరణపై నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఇక్కడ ఇండస్ట్రియల్ పార్కు కోసం 351 ఎకరాల భూసేకరణకు నోటిఫికేషన్ ఇచ్చింది. అయితే, 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం చెల్లించడం లేదంటూ పిటిషనర్ కోర్టుకు తెలిపారు.

## సంపాదకీయం

# యుఎస్‌కు దూరమవుతున్న మిత్రదేశాలు

ప్రపంచమంతా ప్రస్తుతం ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ గురించే చర్చించుకుంటున్నది. బుల్లితెరపై ఒక హాస్యనటుడిగా పని చేసి, అనేక మంది ప్రజల అభిమానం సంపాదించుకుని అవినీతి వ్యతిరేక ఉద్యమం ద్వారా ప్రజలకు మరింత చేరువై, అవినీతి రహిత పాలన అందిస్తానని, రాజ్యాంగాన్ని మారుస్తానని వాగ్దానం చేసి, 2019 ఎన్నికల్లో ఉక్రెయిన్‌కు అధ్యక్షుడైన వ్లాదిమిర్ జెలెన్ స్కీ పరిపాలనపై పూర్తి స్థాయిలో దృష్టి సారించలేకపోయారు. కోవిడ్ నుంచి ఉక్రెయిన్ కోలుకునేలోగా ఉక్రెయిన్‌ను రష్యా యుద్ధం ముంచెత్తింది. నాటోలో చేరాలనే జెలెన్ స్కీ వాదం రష్యాకు కోపం తెప్పించింది. నాటో దళాలు ఉక్రెయిన్ భూభాగాల్లోకి వస్తే అది అంతిమంగా రష్యా సార్వభౌమత్వానికి విఘాతం లా మారుతుందని రష్యా అధ్యక్షుడు పుతిన్ భావించారు. జెలెన్ స్కీ అప్పటి అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, నాటో కూటమిని నమ్ముకుని రష్యాతో యుద్ధానికి దిగడం వ్యూహాత్మక తప్పిదమనే చెప్పాలి. అయినప్పటికీ రష్యాను ఎదుర్కోవడంలో జెలెన్ స్కీ సాహసోపేతంగానే పోరాడిన విషయం విదితమే. కోవిడ్ సమయంలో ప్రజలకు అండగా నిలబడ్డారు. యుద్ధ సమయంలో స్వయంగా మిలిటరీ దుస్తులు ధరించి ప్రత్యక్షంగా యుద్ధరంగంలోకి దిగారు. అమెరికా నుండి లక్షల కోట్ల రూపాయల ఆర్థిక, ఆయుధ సహాయం పొంది, శత్రుభయంకరమైన బలమైన రష్యాతో దీటుగా యుద్ధరంగంలోకి దిగి, ఒకానొక సమయంలో రష్యా భూభాగాల్లోకి తన సైన్యాన్ని చొప్పించి, పుతిన్‌కు సైతం ముచ్చెమటలు పట్టించిన జెలెన్ స్కీ అమెరికా రాజకీయ ముఖచిత్రం మారడంతో, ట్రంప్ మధ్యవర్తిత్వంతో శాంతి ఒప్పందం కుదుర్చుకోక తప్పని పరిస్థితుల్లో వైట్‌హౌస్‌కు రావడం జరిగింది. ఉక్రెయిన్ దేశంలోని రేర్ ఎర్త్ మినరల్స్ కోసం డీల్ కుదుర్చుకోవాలని ఉబలాటపడిన ట్రంప్‌కు జెలెన్ స్కీ సంధించిన ప్రశ్నలు చిక్కుముడిగా మారిపోయాయి. శాంతి ఒప్పందం అటకెక్కింది. ఇప్పటి వరకు బిలియన్ డాలర్ల సహాయం చేసినందుకు ఉక్రెయిన్‌లో నిక్షిప్తమైన ఖనిజ సంపదలో 50% వాటా తమదే నంటూ ట్రంప్ పట్టుబట్టినా, ఉక్రెయిన్‌కు రష్యా నుండి భద్రత విషయంలో హామీ ఇవ్వకుండా ఎలాంటి ఒప్పందం చేసుకోబోనని జెలెన్ స్కీ ట్రంప్ మొహం పైనే తమ అభిప్రాయాన్ని కుండబద్దలు కొట్టినట్టు చెప్పాడు. ట్రంప్ షరతులను అంగీకరించి, రష్యాతో సంధి కుదుర్చుకుని, జెలెన్ స్కీ ఒక కమెడియన్‌గా మారిపోతారని భావించిన వారి అంచనాలను తల్లక్రిందులు చేస్తూ, శ్వేతసౌధంలో జెలెన్ స్కీ ట్రంప్‌పై తిరుగుబాటు బావుటా ఎగుర వేసి ప్రపంచం దృష్టిలో అమెరికాను ధిక్కరించిన హీరోగా చరిత్ర సృష్టించాడు. నాటో కూడా జెలెన్ స్కీ వైపే నిలబడింది. యూరోపియన్ యూనియన్‌లోని పలు దేశాలు ఉక్రెయిన్ వైఖరిని సమర్థించాయి. ఉక్రెయిన్ రక్షణ వ్యవస్థ బలోపేతానికి బ్రిటన్ ఏకంగా 3 బిలియన్ డాలర్ల సహాయం ప్రకటించడం ట్రంప్‌కు ఎదురుదెబ్బ కాగలదు. తన వితండవాదంతో, మూర?ంగా ప్రవర్తిస్తున్న ట్రంప్‌కు యూరోపియన్ దేశాలు ఎదురు తిరుగుతున్నాయి. మెక్సికో నాది, పనామా నాది, గ్రీన్‌లాండ్ నాది,- కెనడా నాది అంటూ తనకు తానే స్వయంగా ప్రకటించుకున్న డొనాల్డ్ ట్రంప్‌కు క్రమేపీ మిత్రదేశాలు కూడా దూరమైపోతున్నాయి. యూరప్ నుంచి 30 దేశాలు, ఉత్తర అమెరికా నుంచి అమెరికా, కెనడాలు నాటో సభ్యదేశాలుగా ఉన్నాయి. తనకు చిరకాల ప్రత్యర్థిగా ఉన్న రష్యాకు అనుకూలంగా ఐక్యరాజ్య సమితిలో అమెరికా ఓటేయడం మిత్రదేశాలుగా ఉన్న యూరప్ దేశాలను నిందించడం, తటస్థ వైఖరి అవలంబిస్తున్న భారత్‌కు ఎందుకు సహాయం చేయాలని గర్జించడం అమెరికాకు తగనిపని. ట్రంప్ పాలనలో అమెరికా ఎటు వైపు పయనిస్తుందో ఎవరికీ అవగతం కావడం లేదు. క్లీన్ ఎనర్జీ విషయంలో కూడా విభేదించి, వాతావరణ మార్పులకు సంబంధించిన పారిస్ ఒప్పందంనుంచి మరోసారి వైదొలగడం ట్రంప్ అహానికి పరాకాష్ఠ. ఇప్పటికే అమెరికా డబ్ల్యుహెచ్ఓ నుండి వైదొలగింది, సమీప భవిష్యత్తులో నాటోలో ఉంటుందో లేదో తెలియదు, ఐక్యరాజ్య సమితిలో ఉంటుందో లేదో తెలియదు. పనామా కాలువ విషయంలో ట్రంప్ పోకడ అభ్యంతకరం. ఒకప్పుడు స్పానిష్ పాలనలో ఉండి, తర్వాత కొలంబియాలో ఒక ప్రావెన్స్‌గా ఉన్న పనామా 1903లో కొలంబియా నుండి స్వాతంత్ర్యం ప్రకటించుకుని ప్రత్యేక దేశంగా అవతరించింది. ఫసిఫిక్, అట్లాంటిక్ మహాసముద్రాలను కలుపుతూ పనామా కాలువ నిర్మాణం జరిగింది. ఉత్తర అమెరికా, దక్షిణ అమెరికా ఖండాలను కలిపే పనామా కాలువ నిర్మాణం ఫ్రెంచ్‌వారు ప్రారంభించగా, అమెరికా దశాబ్దకాలం కష్టించి, పనమా కాలువ నిర్మాణం పూర్తిచేసింది. అప్పటి అమెరికా అధ్యక్షుడు థియోడర్ రూజ్‌వెల్ట్ హయాంలో పూర్తయిన పనామా కాలువ నిజానికి అమెరికా కృషి ఫలితమే. పనామా కాలువను అమెరికా నిర్మించినా, జిమ్మీ కార్టర్ పనామా కాలువను పనామా దేశానికి 48 ఏండ్ల క్రితం అప్పగించాడు. ఈ కారణంగా పనామా కాలువపై అమెరికాకు ప్రస్తుతం ఎలాంటి అధికారం లేదు. ఇతర దేశాల మాదిరిగానే అమెరికా కూడా తన వాణిజ్య అవసరాల కోసం పనామా కాలువను ఉపయోగించుకోవచ్చు. ట్రంప్ ఆరోపిస్తున్నట్టుగా పనామా కాలువలో చైనా జోక్యం లేదని చైనా, యూరోపియన్ యూనియన్, యుఎస్‌లకు పనామా కాలువతో సంబంధం లేదని ప్రస్తుత పనామా అధ్యక్షుడు జోస్ రౌల్ ములినో ఇటీవల పేర్కొన్నారు. పనామా జలమార్గాన్ని వాణిజ్య అవసరాల కోసం వినియోగించే దేశాల్లో అమెరికాది ప్రథమ స్థానం, తర్వాత స్థానాల్లో చైనా, జపాన్‌లున్నాయి. పనామా కాలువను ఆక్రమించుకోవడానికి ప్రస్తుతం ట్రంప్ ప్రయత్నించడం క్షంతవ్యం కాదు. యూరోపియన్ యూనియన్ పట్ల విముఖత, బ్రిక్స్ దేశాల పట్ల ఆగ్రహం ట్రంప్ అసహనాన్ని సూచిస్తున్నది. ప్రపంచ దేశాల వాణిజ్య వ్యవహారాలన్నీ డాలర్‌తోనే జరగాలని అమెరికా శాసించడం విజ్ఞత కాబోదు. ప్రతీ దేశం ఇతర దేశాలకు దీటుగా, ఆర్థికంగా ఎదగాలని కోరుకోవడంలో తప్పులేదు. 'మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్' అనే ట్రంప్ తన నినాదాన్ని సాకారం చేసుకోవడానికి ప్రయత్నించడాన్ని కూడా తప్పుపట్టలేం. అయితే తన ఖజానా నింపుకోవడానికి ఇతరుల జేబులు కొట్టడమే అభ్యంతరకరం. భయపెట్టి ఇతర దేశాల సంపద కొల్లగొట్టి, ఎదురు తిరిగిన దేశాల భరతం పట్టాలనే ధోరణి సముచితం కాదు. ఇతర దేశాలను ఆక్రమించాలనుకోవడం, ఇతర దేశాల వస్తువులపై అధిక శాతం సుంకాలు విధించడం, ఇతర దేశాల అభివృద్ధిని నాశనం చేయాలనుకోవడం అమెరికా దివాళా కోరుతనానికి నిదర్శనం. ట్రంప్ విధానాలతో విసుగెత్తిపోయిన అమెరికా మిత్రదేశాలు కూడా అమెరికాకు దీటైన ప్రత్యామ్నాయంగా ఎదగాలని ఆశించడం అత్యాశ కాబోదు. ఇప్పటికే అమెరికా డాలర్ ప్రపంచ వాణిజ్యవిపణిని శాసిస్తున్న నేపథ్యంలో చాలా దేశాల కరెన్సీ విలువ దారుణంగా తగ్గిపోతున్నది. డాలర్ ప్రభావంతో భారత కరెన్సీ చాలా సంవత్సరాలుగా పతనంలో పయనిస్తున్నది. ఇది అభివృద్ధికి చిహ్నం కాదు. అమెరికా డాలర్‌కు ప్రత్యామ్నాయంగా బ్రిక్స్ దేశాలు స్వంత కరెన్సీ రూపకల్పనకు ప్రయత్నాలు చేయడం ట్రంప్‌కు రుచించడం లేదు. అమెరికా అధ్యక్షుడు ఉక్రెయిన్- రష్యాల మధ్య సాగుతున్న యుద్ధాన్ని నివారించాలనుకోవడం హర్షించదగ్గ విషయమే. అయితే ఇందుకు అనుసరిస్తున్న పద్ధతి ఆక్షేపణీయం. ట్రేడ్ డీల్ పేరుతో ఉక్రెయిన్‌లోని రేర్ ఎర్త్ మినరల్స్ కొల్లగొట్టాలనుకోవడం, ఉక్రెయిన్ భద్రతకు హామీని ఇవ్వకపోవడం సరైన చర్య కాదు. జెలెన్ స్కీ కూడా ఆవేశంతో దౌత్య నియమాలను ఉల్లంఘించి, శ్వేత సౌధానికున్న విలువను దిగజార్చడానికి యత్నించడం అనుచితం. ఎవరు ఉక్రెయిన్‌కు అండగా నిలబడాలనుకున్నా, అమెరికా సహకారం లేనిదే జెలెన్ స్కీ సాధించేదేమీ ఉండదు. ఉక్రెయిన్ యుద్ధాన్ని సాగదీయాలనుకుంటే, ఇప్పటికే 20% భూభాగాలను కోల్పోయిన ఉక్రెయిన్ పూర్తిగా రష్యాపరమయ్యే సూచనలు అధికంగా ఉన్నాయి. ఇదే సందర్భంలో ఆపదలో ఉన్న ఉక్రెయిన్ బలహీనతను ట్రంప్ అవకాశంగా తీసుకోవడం సమంజసంగా లేదు. తన స్వంత బలం మీద ఆధారపడకుండా ఇతర దేశాల ఆయుధ బలగంపై ఆధారపడుతూ మూడేండ్లు యుద్ధం చేసిన జెలెస్కీ ఉక్రెయిన్ ప్రజల దృష్టిలో ట్రంప్‌ను, పుతిన్‌ను ధిక్కరించిన హీరోగా మిగలవచ్చు. రష్యాతో ఇంకా యుద్ధాన్ని కొనసాగిస్తే, రాగల పరిణామాలు భయంకరంగా మారే అవకాశాలున్నాయి. పరిస్థితులు వికటిస్తే జెలెన్ స్కీని పొగిడినవారే ద్వేషించే పరిస్థితులు ఉత్పన్నం కావచ్చు.

# ప్రథమ నేపథ్య గాయకుడు

"శ్రీ హనుమాన్ గురుదేవులు నా యెద పలికిన సీతా రామ కథ....నే పలికెద సీతా రామ కథ"... ఎమ్మెస్ రామారావు సుమధుర కంఠం నుండి జాలువారిన సుందరాకాండ వినని తెలుగు వారు ఉండరంటే అతిశయోక్తి కాదేమో. హనుమాన్ జయంతి, శ్రీ రామ నవమి నేపథ్యం లో, హనుమాన్ మండల దీక్షలు, రామ నవరాత్రుల సందర్భంగా ఎక్కడ విన్నా సుందరాకాండ విని పించడం సర్వ సాధారణమే. అంతే కాక, ఆంజనేయ, రామాలయాలలో నిరంతరం మైకుల ద్వారా రామా రావు గానం చేసిన సుందరాకాండ ప్రతిధ్వనించడం కద్దు. మోపర్తి సీతారామారావు అంటే ఎవరో చాలామందికి వెంటనే స్ఫురించక పోవచ్చును. కాని ఎం.ఎస్.రామారావు అనగానే తెలుగు సినిమాల తొలి నేపథ్య గాయకునిగా సంగీతాభిమానులకు, పాత తరం సినీ ప్రేక్షకులకూ ఆయన గుర్తుంటారు. సుందరదాసు' అన గానే ఆయన యావత్ తెలుగు ప్రజ లందరికీ సుపరిచితులు, సుప్రసి ద్ధులు. ఆయన రచించి, సంగీతం సమకూర్చి గానం చేసిన 'సుందర కాండ' గీతాలు యావదాంధ్ర దేశంలోనూ మారు మ్రోగాయి. మారు మ్రోగుతున్నాయి. ఇంకా మారు మ్రోగుతూనే ఉంటాయి. రామాయణంలోని మధురమైన 'సుందరకాండ' కథను, తేట తెలుగులో, మృదు మధురమైన శైలిలో ఆయన పాడిన తీరు అసమానం, అపూర్వం, అద్వితీ యం. ఇలా మూడు విధాలుగా స్వీయ రచన గావించి, సంగీతం సమకూర్చి, స్వయంగా గానం చేసిన అసమాన ప్రతిభాశాలి ఎమ్మెస్ రామారావుకు ముందు మరొక లేరనడం అతిశయోక్తి కాదు. ఆయనకు "సుందర దాసు" అనే బిరుదు ఉంది. గేయ రూపంలో రచించి గానం చేసిన రామయణ భాగం సుందరకాండము "ఎమ్మెస్ రామారావు సుందరకాండ" గా సుప్రసిద్ధం. తులసీదాసు రచించిన హనుమాన్ చాలీసాను తెలుగులోకి అనువదించి ఆకాశవాణిలో పాడా రు. ఆ రెండూ ఆయనకు మంచి గుర్తింపును, ఖ్యాతిని తెచ్చి పెట్టాయి. ఎమ్మెస్ రామారావు (మోపర్తి సీతారామారావు) 1921 మార్చి 7 న గుంటూరు జిల్లా అమృతలూరు మండలానికి చెందిన మోపర్రు గ్రామలో జన్మించారు. ఈయన తల్లిదండ్రులు మోపర్తి రంగయ్య, మంగమ్మ గార్లు సీతారామ భక్తులు. చిన్నతనం నుండే రామారావు గారు పాటలు పాడుతుండేవారు. ఈయ న విద్యాభ్యాసము నిడుబ్రోలు ఉన్నత పాఠశాలలో, గుంటూరు హిందూ కళాశాలలో జరిగింది. ఇంటర్మీడియేట్ రెండవ సంవత్సరం చదువుతున్న రోజుల్లో (1941 లో) అంతర్ కళాశాలల లలిత సంగీత పోటీలో మొదటి బహుమతి గెలుచు కున్నారు. న్యాయనిర్ణేతల్లో ఒకరైన అడవి బాపిరాజు చలన చిత్ర రంగంలో ప్రవేశించమని ఆయనను చాలా ప్రోత్సహించారు.




1944 లో ప్రఖ్యాత సినీ దర్శక నిర్మాత వై.వి.రావు తన తహసీల్దార్ చిత్రంలో ఎమ్మెస్ చేత మొదటి సారిగా "ఈ రేయి నన్నొల్ల నేరవా రాజా" అనే ఎంకి పాట పాడించా రు. ఆ చిత్రంలో కథా నాయకుని పాత్ర పోషించిన సి.హెచ్. నారాయణ రావుకు పాడారు. తెలుగు చలన చిత్ర చరిత్రలో ఇది మొట్ట మొదటి నేపథ్య గానం. అలా తెలుగు చలనచిత్ర చరిత్రలో మొట్ట మొదటి నేపథ్య గాయకులుగా గుర్తింపు పొందారు. తరువాత ఎమ్మెస్ దీక్ష, ద్రోహి, మొదటి రాత్రి, పాండురంగ మహత్యం, నా యిల్లు, సీతారామ కల్యాణము, శ్రీరామాంజనేయ యుద్ధము మొదలైన సినిమాలలో పాడారు.

1944 నుంచి 64 వరకు తెలుగు చలన చిత్రాలలో నేపథ్య గాయకునిగా మద్రాసులో నివసించిన ఆయన 5 సంవత్సరాల పాటు కర్ణాటక శాస్త్రీయ సంగీతం నేర్చుకు న్నారు. కొన్ని పాటలు రాసి నల్ల పిల్ల, తాజ్ మహల్, హంపి, కనీసం, హిమాలయాలకు రాలేనయ్యా, మొదలైన గ్రామఫోన్ రికార్డులు ఇచ్చారు. నీరాజనం చిత్రంలో "ఈ విశాల ప్రశాంత ఏకాంత సౌధములో నిదురించు జహాపనా" పాటలో ఎమ్మెస్ గొంతు వినిపించింది. 1963 సంవత్సరాంతంలో మద్రాసు వదిలి వెళ్లి, రాజమండ్రి చేరుకుని 1974వరకు అక్కడే నివసించారు. అక్కడ నవభారతి గురుకులంలో పది సంవత్సరాలు ఉద్యోగం చేసా రు. 1970 లో పెద్ద కుమారుడు బాబూరావు భారతీయ వాయుసేన ఇండియన్ ఏర్ ఫోర్స్ లో పైలట్ ఆఫీసరుగా నియమితుడైనారు. 1971లో పాకిస్థానుతో జరిగిన యుద్ధ కాలంలో అతని ఆచూకీ తెలియ లేదు. తల్లి తండ్రులిద్దరూ భయం చెంది కుమారుని క్షేమం కోసం వాయు కుమారుడైన హనుమంతుని ఆరాధించడం మొదలు పెట్టారు. తర్వాత కొంత కాలానికి అబ్బాయి క్షేమంగా ఇల్లు చేరడంతో శ్రీ హనుమానుడే వారి ఇష్ట దైవమైనాడు. ఆయన హను మాన్ చాలీసా, సుందరకాండ వ్రాయడానికి అదే ప్రేరణ. 1972 నుండి 74 వరకు తులసీదాసు హనుమాన్ చాలీసాను హిందీ నుంచి తెలుగులోనికి అనువదిం చారు, తన పేరుతో అవినాభావ సంబంధమేర్పడ్డ సుందరకాండ గేయ రచన చేశాడు. 1975 నుంచి హైదరాబాదులోని చిక్కడపల్లిలో నివసించారు. రామారావుకు 1977 సంవత్సరంలో సుందరదాసు అనే బిరుదాన్ని ఇచ్చారు. ఈయన ఏప్రిల్ 20, 1992న హైదరా బాదులో తుది శ్వాస విడిచారు.

# పుస్తకాలే అయన ప్రాణం.. పుస్తకాలయాలే ఆయన లోకం

పుట్టడం, గిట్టడం సహజం. జీవించినంతలో సమాజానికి ఉపయోగపడే పనులు చేయడం మానవ ధర్మం. కొంతమంది మాత్రమే తమ జీవితంలో ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేసి తమ జీవితాన్నే ఫణంగా పెట్టి మానవ జాతిలో చిరస్థాయిగా తరతరాలుగా నిలిచిపోతారు . అలాంటి వాటిలో...అయ్యంకి వెంకట రమణయ్య ముఖ్యులు. గ్రంథాలయోద్యమం అనగానే గుర్తుకు వచ్చే పేరు ఆయనదే. "పుస్తకాలే ప్రాణంగా...పుస్తకాలయాలే లోకం"గా జీవించిన వ్యక్తి. గ్రంథాలయోద్యమ పితా మహుడుగా, జీవితాంతం గ్రంథాలయాల అభివృద్ధి కోసం, అద్వితీయంగా, అనన్యంగా, అహర్నిశలూ, బహుముఖ సేవలందించిన గొప్ప వ్యక్తి అయ్యంకి. అయ్యంకి వెంకట రమణయ్య (1890–1979) గ్రంథాలయోద్యమ కారుడు, ఆయుర్వేదం, ప్రకృతి వైద్యంలో సిద్ధహస్తులు, పత్రికా సంపాదకులు. గ్రంథాలయ సర్వస్వము అనే పత్రికను నిర్వహించారు. అయన గ్రంథాలయ ఉద్యమంలో జీవితాంతం విశేష కృషి సల్పి గ్రంథాలయ పితా మహుడుగా పేరు గాంచారు. ఆయన తూర్పు గోదావరి జిల్లా రామచంద్రపురం తాలూకా అనపర్తి నియోజక వర్గంలోని బిక్కవోలు మండంలో గల కొంకుదురు గ్రామంలో 1890 జూలై 24న జన్మించారు. అయన తల్లిదండ్రులు వెంకటరత్నం, మంగమాంబ. తండ్రి వెంకతరత్నం గారు నీటిపారుదల శాఖలో ఉద్యోగి. 1907లోప్రముఖ జాతీయ నాయకుడు, స్వాతంత్ర్య సమర యోధుడు బిపిన్ చంద్రపాల్ రాజమండ్రి లో భారత స్వాతంత్ర్య సమరంలో యువకులు పాల్గొనాలని ఇచ్చిన ఉత్తేజ పూరితమైన ఉపన్యాసాలు విని, చదువుకు స్వస్తి చెప్పి దేశ సేవకు జీవితాన్ని అంకితం చెయ్యటానికి 'రక్షాబంధనం ' కట్టుకొన్నారు.




దేశంలోని పలు సమస్యలకు ముఖ్యకారణం అవిద్య, అజ్ఞానం అని గ్రహించి, అందరినీ విద్యా వంతులుగా, జ్ఞాన వంతులుగా చెయ్యాలని అందుకు గ్రంథాలయాల వ్యాప్తి అవసరమని భావించి ఆ ఉద్యమ వ్యాప్తికి కంకణం కట్టుకొన్నారు. 1910 లో బందరులో "ఆంధ్ర సాహిత్య పత్రిక"ను స్థాపించి, గురజాడ, రాయప్రోలు, శ్రీశ్రీ రచనలను ప్రచురించి, ప్రజలను చైతన్య వంతం చేశారు. 1914లో ప్రథమ ఆంధ్ర రాష్ట్ర గ్రంథ భాండాగార ప్రతినిధుల మహాసభలను విజయ వాడలో నిర్వహించారు. 1919, నవంబరు-14న, చెన్నైలో తొలి "అఖిల భారత పౌర గ్రంథాలయం" ను స్థాపించి, మొదటి మహా సభను నిర్వహించారు. అలాగే 'గ్రంథాలయ సర్వస్వం' (త్రైమాసిక), 'ఇండియన్ లైబ్రరీ జర్నల్', 'కొరడా', 'ప్రకృతి', 'ది ఇండియన్ నేచురోపతి',' 'సహకారం', 'దివ్యజ్ఞాన దీపిక' వంటి పత్రికలను కూడా నడిపారు. 1911లో విజయవాడలో రామమోహన గ్రంథాలయ స్థాపనకు తోడ్పడ్డాడు. 1914లో విజయ వాడలో ఆంధ్రదేశ గ్రంథ భాండాగార, ప్రతినిధుల గ్రంథాలయ మహా సభలు జరిపి భారత దేశంలో తొలిసారిగా గ్రంథాలయ సంఘాన్ని, 1915లో సంఘ పక్షాన గ్రంథాలయ సర్వస్వం పత్రికను స్థాపించడానికి తోడ్పడ్డారు. 1919లో అఖిల భారత పౌర గ్రంథాలయ సంఘాన్ని స్థాపించి, 1924లో ఆ సంఘ పక్షాన ఇండియన్ లైబ్రరీ జర్నల్ అనే ఆంగ్ల పత్రికను ప్రారంభించారు. 1934-1948 మధ్యకాలం లో గ్రంథాలయ యాత్రలను అపూర్వమైన స్థాయిలో పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాలలో కార్యదర్శులు నిర్వహించారు. వీరి మూలంగా వందల సంఖ్యలో కొత్త గ్రంథాలయాలు ఏర్పడ్డాయి. మూసి వేసినవి పునరుద్ధరించ బడ్డాయి. 1920, 1934లలో గ్రంథాలయ కార్యదర్శులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఆంధ్రదేశంలోని ప్రతి గ్రామం పర్యటించారు. అయ్యంకి వెంకట రమణయ్య, దేశంలో పూర్తిస్థాయిలో గ్రంథాలయాలను నెలకొల్పిన వ్యక్తిగా పేరు గడించారు. ఆంధ్రభాషాభివర్ధినీ మండలి, ఆంధ్రపరిషత్తు, కళాపీఠము, దివ్యజ్ఞాన చంద్రికామండలి అనే గ్రంథమాలలను స్థాపించి అనేక ఉత్తమ రచనలను తెలుగు పాఠకులకు అందించారు. గ్రంథాలయోద్యమంలో ఆయన సేవలను గుర్తించి, ఆయన సప్తతి మహోత్సవ సందర్భంగా, గుడివాడలో 'సరస్వతీ సామ్రాజ్య ప్రతిష్ఠాపనాచార్య' బిరుదుతో సత్కరించారు. 1919లో అఖిల భారత పౌర గ్రంథాలయ సంఘాన్ని స్థాపించిన రోజును భారత గ్రంథాలయ సంస్థ గుర్తించి నేషనల్ లైబ్రరీ డే (జాతీయ గ్రంథాలయ వారోత్సవ దినం)"గా దేశమంతటా 1968 నుంచి ప్రతి సంవత్సరం జాతీయ గ్రంథాలయ1968 నుండి, "జరుపుకొను చున్నారు. ఆయన అనేక గ్రంథాలయ యాత్రలను నిర్వహించి, "ప్రజా గ్రంథాలయమే ప్రజల విశ్వవిద్యాలయం" అని చాటి చెప్పారు. భారత ప్రభుత్వం ఆయన గ్రంథాలయ సేవలకు స్పందించి 1972 లో' 'పద్మశ్రీ'తో .గౌరవించింది. గ్రంథాలయ పితామహ, గ్రంథాల యోద్ధారక, గ్రంథాలయ విశారద, సరస్వతీ సామ్రాజ్య ప్రతిష్ఠాపనాచార్య, సరస్వతీ రమారమణ, గ్రంథాలయ విశారద వంటి బిరుదులు అందుకున్నారు. 1977లో ప్రొఫెసర్ కౌలా అంతర్జాతీయ స్వర్ణపతకం పొందారు. ఆంధ్రవిశ్వ కళాపరిషత్తు గ్రంథాలయ శాస్త్ర పరీక్షలో ఉత్తమ విద్యార్థికి అయన పేరుతో స్వర్ణ పతకం ఇస్తున్నది. 1979లో అయ్యంకి లైబ్రరీ కమిటీ ఏర్పడి ప్రతి సంవత్సరం ఉత్తమ గ్రంథాలయ కార్యకర్తను సత్కరిస్తోంది. ఆయన తండ్రి వెంకట రత్నం అయ్యంకిలో శ్రీ గంగా పర్వత.వర్ధనీ సమేత రామలింగేశ్వరస్వామి ఆలయం నిర్మించారు. వెంకట రమణయ్య 1979, మార్చి 7న మరణించారు.

# దార కళ్యాణి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఉపాధ్యాయ పట్టుబద్రుల విజయోత్సవ సంబరాలు






**బెల్లంపల్లి,మార్చి 06(సూర్యరేఖ)** ఉమ్మడి అదిలాబాద్ కరీంనగర్ నిజామాబాద్ మెదక్ జిల్లాలలో ఉపాధ్యాయ పట్టుబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించిన సందర్భంగా బెల్లంపల్లి పట్టణంలో బీజేపీ అధ్యక్షులు దార కళ్యాణి ఆధ్వర్యంలో కాంటా చౌరస్తా ఏరియాలో టపాకాయలు కాలుస్తూ మిఠాయిలు తినిపించుకుంటూ సంబరాలు చేశారు. ఈ సందర్భంగా దార కళ్యాణి మాట్లాడుతూ...ముందుగా గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ గా గెలుపొందిన అంజిరెడ్డికి అదేవిధంగా టీచర్ ఎమ్మెల్సీగా గెలుపొందిన మల్కా కొమరయ్యకి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. 6 గ్యారంటీలు 66 అబద్ధాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వానికి అబద్ధాలతో గెలువలేమని మరొక్కసారి నిరుపన అయ్యింది. నరేంద్ర మోడీ అభివృద్ధితోటే ఈ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించామని వారు తెలిపారు. అలాగే భారతీయ జనతా పార్టీకి ఓటు వేసి గెలిపించిన పట్టభద్రులకు, ఉపాధ్యాయులకి ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కార్యకర్తలు,నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు డాక్టర్ బ్రహ్మానందం, వడ్నాల స్వామి,జీదుల రాములు,గంపల చంద్రమౌళి,ఎస్సీ మోర్చా కార్యదర్శి కల్లపల్లి నవీన్,కార్యవర్గ సభ్యులు ఎరుకల నర్సింగ్ పట్టణ,కార్యదర్శి సల్లం సుమలత, బూత్ స్థాయి నాయకులు కోదాటి స్వర్ణలత, కోదాటి కళావతి, చింతకింది లావణ్య,గౌడ్ షేక్ బాబా, ఎర్రోజు శ్రీనివాస్, డి.రాజేశం, కునిరాజుల అరవింద్, గాద సూర్యతేజ,సంతోషం గణేష్,రాజశేఖర్, హరీష్, కార్యకర్తలు, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ యూత్ కాంగ్రెస్ బలోపేతం కోసం కృషి..






**మల్లాపూర్ యూత్ కాంగ్రెస్ నూతన కమిటీ నియామకం..**

**ఉప్పల్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్**

**ఉప్పల్ మార్చి 06 (సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గం మల్లాపూర్ 5వ డివిజన్ యూత్ కాంగ్రెస్ నూతన కమిటీని ఉప్పల్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ ఆధ్వర్యంలో నియమించడం జరిగింది. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్ పటేల్ చేతుల మీదుగా నూతన కమిటీ ప్రతినిధులకు నియామక పత్రాలను అందజేశారు. జనరల్ సెక్రటరీగా గడ్డం వినేష్ యాదవ్,వైస్ ప్రెసిడెంట్‌గా రాకేష్ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పర్వీస్, లను నియమించడం జరిగింది. ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ మాట్లాడుతూ... నూతనంగా నియమించిన మల్లాపూర్ యూత్ కాంగ్రెస్ ప్రతినిధులు పార్టీ ప్రతిష్ఠత కోసం పనిచేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు లబ్ధిదారులకు చేరేలా అవసరమైన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మెరుపుల జయంత్ గౌడ్, అఖిల్, రేవంత్,రాకేష్,మణిదీప్ యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మాంసాహారులకు అత్యుత్తమమైనది మధూస్ హెర్బల్ చికెన్



## ఎన్.ఎం.ఆర్.ఐ.డైరెక్టర్ డాక్టర్ ఎస్.బి.బర్బుద్దే

**హైదరాబాద్,మార్చి 06 (సూర్యరేఖ)** యాంటీబయాటిక్స్ లేకుండా వినియోగదారులకు సురక్షితమైన,రుచికరమైన పోషకాలతో కూడిన చికెన్ అందించటానికి మధూస్ హెర్బల్ చికెన్ వారు చేస్తున్న కృషి అభినందనీయమని ఐసిఎఆర్-నేషనల్ మీట్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ డాక్టర్ యస్.బి.బర్బుద్దే అన్నారు. గురువారం ఉదయం హైదరాబాద్ లోని ఐసిఎఆర్ నేషనల్ మీట్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ లో జరిగిన మధూస్ హెర్బల్ చికెన్ ప్రారంభంగా జరిగిన సాంకేతిక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఆకలి సూచికలో 125 దేశాలలో భారతదేశం 111 వ స్థానంలో ఉండటం భారత జనాభా పోషక అవసరాలను పెంచాల్సిన అవసరాన్ని సూచిస్తుందన్నారు. మాంసంతో సహా జంతు ఆధారిత ఆహారాలు ప్రోటీన్, విటమిన్,ఖనిజ అవసరాలను తీర్చడంలో సహాయపడతాయని ఈ సందర్భంగా ఆయన వివరించారు. వ్యవసాయ వ్యాపార ఇంక్యుబేటర్ ప్రిన్సిపల్,సైంటిస్ట్,పిఐ డాక్టర్ యం.ముత్తు కుమార్ పరిశుభ్రమైన మాంసం ఉత్పత్తి, ప్రాముఖ్యత,విలువ జోడింపు,పశువుల సరఫరా గొలుసులో వ్యవస్థాపకులు,స్టార్టప్ లకు అందుబాటులో ఉన్న అవకాశాల పై ప్రజంటేషన్ ఇచ్చారు. విలువలతో కూడిన వ్యాపారం చేయటం తన నైజం అని ప్రజలకు ఆరోగ్యకరమైన చికెన్ అందించటానికి అనేక ప్రయోగాల అనంతరం ఈ హెర్బల్ చికెన్ ను అందుబాటులోకి తెచ్చామని మధూస్ హెర్బల్ ఫార్మ్స్ చైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్ వసంతు మధుసూదన్ రెడ్డి అన్నారు. ఇందుకు విశేష కృషి చేసిన పివి నరసింహారావు వెటర్నరీ యూనివర్సిటీ పౌల్ట్రీ రీసెర్చ్ స్టేషన్ హైదరాబాద్ ప్రొఫెసర్ గుర్రం.శ్రీనివాస్ ముఖ్యంగా మాకు సలహాలు సూచనలు ఇస్తూ మాకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించిన ఐసిఎఆర్-యన్.యం.ఆర్ ఐ.డైరక్టర్ డాక్టర్ యస్.బి.బర్బుద్దేకి అలాగే సైంటిస్ట్ డాక్టర్ ముత్తు కుమార్ కి ఆయన ధన్యవాదాలు తెలిపారు. నిబంధనలకు అనుగుణంగా చేస్తున్న ప్రాసెసింగ్ విధానాన్ని గురించి మధూస్ హెర్బల్ చికెన్ సిఈఓ యస్.వి.రామప్రసాద్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఎంతో ఆరోగ్యకరమైన వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమానికి పలువురు మేధావులు,విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని అభినందించారు.

## మల్లాపూర్ డివిజన్ మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నజ్మా బేగం నియామకం



**ఉప్పల్,మార్చి 06 (సూర్యరేఖ)**అల్ ఇండియా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆల్కలాంబ ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు మిగిలి సునీత రావు సూచనల మేరకు మహిళా కాంగ్రెస్ అత్యధిక సభ్యత్వ నమోదు చేసినందుకు మల్లాపూర్ 5వ డివిజన్ మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నజ్మా బేగం ను మేడ్చల్, మల్కాజ్గిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాజనోళ్ళ లక్ష్మీ నియమించారు. గురువారం నియామక పత్రాన్ని నజ్మా బేగంకు రాజనోళ్ల లక్ష్మి అందించారు. ఈ సందర్భంగా నజ్మాబేగం మాట్లాడుతూ...మహిళా కాంగ్రెస్ సభ్యత్వ నమోదు చేసినందుకు నన్ను పార్టీ గుర్తించి ప్రధాన కార్యదర్శిగా నియమించిన జిల్లా అధ్యక్షురాలు,ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. పార్టీ పదవి రావడానికి తనకు సహకరించిన గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్, మల్లాపూర్ డివిజన్ సీనియర్ నాయకులకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ ప్రతిష్ట కోసం శాయశక్తుల కృషి చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందేలా తన వంతు కార్యక్రమాలు చేపడతానన్నారు.

## మల్లాపూర్ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలుగా తల్వార్ లక్ష్మి నియామకం..



**ఉప్పల్,మార్చి 06( సూర్యరేఖ)** అల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షరాలు అల్కలాంబ ఆదేశాల మేరకు ఓల్డ్ విలేజ్ మల్లాపూర్ చెందిన తల్వార్ లక్ష్మిని మల్లాపూర్ డివిజన్ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలుగా మేడ్చల్ జిల్లా అధ్యక్షురాలు రాజనోళ్ళ లక్ష్మి నియమించి గురువారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తల్వార్ లక్ష్మీ మాట్లాడుతూ...మహిళ కాంగ్రెస్ సభ్యత్వ నమోదు చేసినందుకు పార్టీ గుర్తించి తనకు ఉపాధ్యక్షురాలు పదవి కట్టబెట్టిన జిల్లా అధ్యక్షురాలు రాజనోళ్ల లక్ష్మి,పదవి రావడానికి సహకరించిన ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి,గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్,లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మల్లాపూర్ డివిజన్లో మహిళా కాంగ్రెస్ ప్రతిష్ట కోసం అవసరమైన కార్యక్రమాలు చేపడతారని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న పథకాలు మహిళలకు చేరేలా తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళలకు పెద్దపీట వేస్తూ అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## డబుల్ ఇంజన్ సర్కార్ ద్వారానే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి..

**ఎమ్మెల్సీ సీట్లు భారతీయ జనతా పార్టీ కైవసం..**

**బీజేపీ క్రమశిక్షణ కమిటీ సభ్యులు బోసుపల్లి ప్రతాప్**



**తూర్కయంజాల్,మార్చి 06 (సూర్యరేఖ)**మున్సిపాలిటీ అధ్యక్షుడు ఎలిమినేటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా ఆవరణలో భాజాపా శ్రేణులు సంబరాలు నిర్వహించాయి. ఈ సందర్భంగా బాణసంచా కాల్చి,మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ క్రమశిక్షణ కమిటీ సభ్యులు బోసుపల్లి ప్రతాప్ హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఎమ్మెల్సీ గెలుపును స్ఫూర్తి తీసుకొని గ్రామాలలో బిజెపి పార్టీ ముందుకు సాగాలని, ప్రజలకు అందుబాటులో ఉండి,విడి విడిగా ప్రచారం చేయాలని డబుల్ ఇంజన్ సర్కార్ ద్వారానే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్,బీఆర్ఎస్,కు,ఒక్క సీటు కూడా దక్కలేదని, రాబోయే రోజుల్లో బిజెపి జండా తెలంగాణలో రెప రెప లాడడం ఖాయమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా కోశాధికారి బచ్చి గళ్ళ రమేష్,శ్రవణ్ గౌడ్,సంజీవ రెడ్డి,మైలారం బాబు,ధారా వెంకటేష్,నాగరాజు, విశాల్,గుండా కృష్ణ,సురేష్, శేఖర్ రెడ్డి,మల్లెల రమేష్, నవీన్,మాలిక్,మరియన్న,తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి శాంతి ఖని లాంగ్వాల్ పేరుపై గ్రామ ప్రజల జీవితాలతో చెలగాటం





**జేఏసీ కన్వీనర్ టి.మని రామ్ సింగ్**

**బెల్లంపల్లి మార్చి 06 (సూర్యరేఖ)**ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ నిజామాబాద్ కి. విజయం శాంతి ఖని లాంగ్ వాల్ అండర్ గ్రౌండ్ మైన్ ప్రాజెక్ట్ పై పరస్పర విరుద్ధ ప్రకటనలు చేస్తూ పర్యావరణ విధ్వంసానికి,భూగర్భ జలాలు అరగంటి పోవటానికి,పంట పొలాలు, పర్యావరణానికి విఘాతం కలిగిస్తున్న సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ పైచర్యలు తీసుకునుట గురించి,తమరిచ్చే అనుమతులు రద్దు చేయుట గురించి.గత 70 సంవత్సరాలుగా,శాంతి ఖని భూగర్భగని ఉత్పత్తి ప్రారంభించింది.దాదాపు 700 నుండి 900 మీటర్ల లోతులో బొగ్గు ఉత్పత్తి చేయుటకు,వందల కోట్ల రూపాయలతో కంటిన్యూస్ మైనర్ ( సీఎంఆర్ ) ఏబోల్టర్ మైనర్ తో పాటు సాఫ్ట్ మైన్ కూడా చేపట్టింది.కానీ ఈ గనిపై ఖర్చుచేసిన వందల కోట్ల రూపాయలకు అనుగుణంగా ఎటువంటి ఉత్పత్తిసాధించలేకపోయింది.ఈ సందర్భంగా జరిగిన ప్రజాభిప్రాయ సేకరణ సందర్భంగా ప్రభావిత గ్రామాల ప్రజలకు అనేక హామీలు కూడా ఇచ్చింది. లింగాపూర్ చెరువులోకి గనిద్వారా వస్తున్న నీటిని నింపుతామని హామీ ఇచ్చింది.ఆ హామీని విస్మరించి చెరువులో నీళ్లు నింపే బాధ్యత నుండి తప్పుకుంది. ఈ ప్రజాభిప్రాయ సేకరణ కంటే ముందే మందమర్రి జనరల్ మేనేజర్ జీఎం ప్రజల్ని పక్కదారి పట్టించే ప్రకటనలు చేశారు.రెండు నాలుకల ధోరణి అనుసరించారు.శాంతి ఖని ఓపెన్ కాస్ట్ చేస్తామని, మీడియా సమక్షంలో ప్రకటించారు. ఈ పరిసర గ్రామాల ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత ఆందోళన నిరసనలు రావడంతో మాట మార్చి ఓపెన్ కాస్ట్ చేయబోమని లాంగ్ ప్రాజెక్టు చేపడతామని మాట మార్చారు.పరిసర గ్రామాల ప్రజలు వీరి మాటలు నమ్మే పరిస్థితి లేదు.ఇంతే కాకుండా ఓపెన్ కాస్ట్ ద్వారా కానీ, లాంగ్ వాల్ మై ప్రాజెక్టు వలన కానీ, మేలు జరగకపోగా ఈ ప్రాంతంలో భూగర్భ జలాలు అడగండి పోయే పరిస్థితి ఉంది.భవిష్యత్తులో గ్రామాలు పంట పొలాలు తోటలు కుంగిపోయే అవకాశం ఉంది, ఆటవి ప్రాంతం కూడా ఉన్నందున పర్యావరణానికి, ఆటవి జంతు జీవజాలానికి ప్రమాదకరమని తెలియజేస్తున్నాం. కనుక ప్రజలు తీవ్ర వ్యతిరేకత కనబరుస్తున్నారు.సింగరేణి యాజమాన్యం వారి అవసరం కోసం ప్రజల్ని చేరువ కావడానికి మెడికల్ క్యాంపులు పెట్టడం ట్రైనింగ్ సెంటర్లు పెట్టడం,ఇలా వీలుకాకపోతే,ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులను తమ విధానాలకు అనుకూలంగా లొంగదీసుకోవడం,ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ ప్రజాప్రతినిధుల ద్వారా ప్రజలపై ఒత్తిడి తీసుకురావడం నమ్మించడం మోసం చేయడం ఆనవాయితీగా వస్తున్నది. ఇంతేకాకుండా బెల్లంపల్లి,లో అనేక భూగర్భగనులు నడిచాయి సింగరేణి యాజమాన్యం వేలకోట్ల రూపాయలు లాభాలు ఆర్జించింది. కానీ ఈ ప్రభావిత గ్రామాలలో కానీ పట్టణాలలో మౌలిక వసతులు కల్పించడంలో విఫలమయింది.డిఎంఎఫ్ఎల్ టిసిఎస్ ఆర్ నిధులు వెచ్చించి ఈ ప్రాంతాల అభివృద్ధికి చర్యలు చేపట్టకపోగా ఆ నిధుల్ని సంబంధంలేని పట్టణాలకు తరలించింది.బొగ్గు తోడుకొని పోయే విధానం తప్ప ఈ ప్రాంతాల అభివృద్ధి పట్ల సింగరేణి యాజమాన్యానికి ఎటువంటి చిత్తశుద్ధి లేదు. ప్రజలకు నష్టం తప్ప కనుక బెల్లంపల్లి శాంతి ఖని ఓపెన్ కాస్ట్,కు,అండర్ గ్రౌండ్ లాంగ్ వాల్ ప్రాజెక్ట్ కు గాని ఎటువంటి అనుమతులు ఇవ్వరాదని ప్రజల పక్షాన తమరిని కోరుతున్నాం.ప్రజల అధిష్టానికి భిన్నంగా ఎటువంటి నిర్ణయం తీసుకున్న ప్రతిఘటన తప్పదని హెచ్చరిస్తున్నామని తెలిపారు.ఇంకా అనేకమంది అభిప్రాయం చెప్పాల్సిన ప్రభావిత గ్రామాల ప్రజలు ఉండగానే అర్ధాంతరంగా ప్రజాభిప్రాయ సేకరణ ముగించినట్లు ప్రకటించిన అధికారులు,బైకాట్ చేస్తున్నట్టు ప్రకటించి వెళ్ళిపోయిన మెజారిటీ గ్రామ ప్రజలు,కార్మిక సంఘాలకు కూడా అభిప్రాయం చెప్పడానికి దక్కని అవకాశం కేవలం ఫార్మాలిటీ కోసమే పెద్ద ఎత్తున ఖర్చు చేసి ప్రజాభిప్రాయ సేకరణ చేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక జేఏసీ ఎండి.ఒజియార్,చాంద్ పాషా,హెచ్ఎంఎస ఐహేట్ యుటి,మణిరామ్ సింగ్,టిఎన్ టియుసి,ప్రధాన కార్యదర్శి ఏ.మహేందర్,నీరటి రాజన్న,ఏం. పోచమల్లు గోగర్ల శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# బెల్లం వలన అసిడిటి పోతుంది..

**అల్లం టీ వలన లాభం..**

**ప్రతిరోజు భోజనం తరవాత చిన్న బెల్లం ముక్క నోటిలో వేసుకొని చప్పరిస్తే తిన్న ఆహారం జీర్ణం ఔతుంది,అసిడిటీ పోతుంది.**

**- అల్లం టీ వలన లాభం..**

**అల్లం ఔషధ గుణాలు ప్రయోజనాలు కలిగి ఉంటుంది. వేసవిలో కడుపు అసౌకర్యం నుంచి, అజీర్ణం నుంచి అల్లం కాపాడుతుంది.అల్లం ప్రేగుల అసౌకర్యంలో బాక్టీరియాను ఉత్పత్తి చేస్తుంది. ప్రొబియాటిక్ గా పని చేస్తుంది.**

**- గర్భాశయ క్యాన్సర్ నుంచి విముక్తి..**





**కొల్చారం,మార్చి 06(సూర్యరేఖ)** మహిళలలో ఎక్కువగా గర్భాశయ కాన్సర్ అధికంగా వస్తుందని,అందరికీ తెలిసిన విషయమే.. అలాంటప్పుడు ఎన్నో జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది.గర్భాశయ క్యాన్సర్ ను దూరం చేసే శక్తి ఆవాలకు వుంది.ముఖ్యంగా ఆవాలు ఉపయోగించకుండా చేసే వంటలు కూడా చాలా అరుదు అని చెప్పవచ్చు.ఎందుకంటే ఆహారం రుచిని పెంచడంలోనూ ఆవాలు ప్రత్యేక పాత్ర పోషిస్తాయి. కొన్ని దశాబ్దాలుగా నల్ల ఆవాలు ప్రావీణ్యంలో ఉన్న విషయం తెలిసిందే.కానీ గత కొన్ని రోజుల నుంచి పసుపు ఆవాలు ప్రాచుర్యం పొందుతున్నాయి. ఇందులో ఉండే అదనపు పోషకాలు కారణంగా ప్రోటీన్లు,ఫైబర్, విటమిన్స్,అలాగే బి కాంప్లెక్స్ విటమిన్లు కూడా పుష్కలంగా లభిస్తాయి.పసుపు ఆవాలు ఏ విధంగా గర్భాశయ క్యాన్సర్ ను నిరోధిస్తుంది అనే విషయం కూడా ఒక సారి చదివి తెలుసుకుందాం..ఆవాలలో గ్లూకోసినోలైట్స్ అనే ముఖ్యమైన ఫైటో కెమికల్ ఉంటుంది.కాబట్టి ఇది శరీరంలో ఫ్రీరాడికల్స్ తో పోరాడి క్యాన్సర్ ను నిరోధించడంలో సహాయ పడుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి.గర్భం, మూత్రాశయం, ప్రేగులకు సంబంధించిన క్యాన్సర్ల నిరోధించడంలో పసుపు ఆవాలు సమర్థవంతంగా పనిచేస్తాయి.మీ ఆహారంలో ప్రతిరోజు పసుపు ఆవాల నుంచి తీసిన నూనె లేదా ఆవాల పొడిని చేర్చుకోవడం వల్ల మంచి ప్రయోజనాలు కలుగుతాయి. ఇందులో ఉండే మెగ్నీషియం కారణంగా జీవక్రియ రేటును పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయి పసుపు ఆవాలు, ప్రొటీన్లు,కార్బోహైడ్రేట్లు ఉండడంవల్ల శరీరానికి మంచి శక్తి కూడా లభిస్తుంది. నోటి నుంచి వచ్చే దుర్వాసన నియంత్రించడానికి కూడా ఒక అద్భుతమైన హార్ రెమడీ అని చెప్పవచ్చు..మీ నోటిలోకి పసుపు ఆవాలతో తీసిన నూనె వేసి ఒక నిమిషం పాటు ఉంచి..బయటకి మూయాలి.ఆ తర్వాత గోరువెచ్చని,నీటితో శుభ్రం చేసుకుంటే నోటి దుర్వాసన కూడా దూరం చేసుకోవచ్చు.ఇక గుండె సంబంధిత రోగాలు,నరం పట్టేయడం,జుట్టు సమస్యలు ఇలా అన్నింటిని దూరం చేయడంలో పసుపు ఆవాలు బాగా పనిచేస్తాయి.

# చల్మెడలో చాకలి ఐలమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం





**నిజాంపేట,మార్చి06(సూర్యరేఖ)** మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో గురువారం రజక సంఘ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చాకలి ఐలమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి రజక సంఘం జిల్లా అధ్యక్షుడు సంగుస్వామి,హాజరై ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...1895 సెప్టెంబర్ 26న వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కిష్టాపూర్ గ్రామంలో జన్మించింది. భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన వీరనారి చాకలి చిట్యాల ఐలమ్మ,తెలంగాణ సాయుధ పోరాటంలో ఆమె ఇల్లునే కార్యాలయంగా మార్చిందన్నారు.చాకలి (చిట్యాల ఐలమ్మ)ఆశ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. గ్రామంలో రజక కులస్తులు ఐలమ్మ విగ్రవాన్ని ఆవిష్కరించుకోవడం గొప్ప విషయం అన్నారు.ఈ కార్యక్రమంలోగ్రామ తాజా మాజీ ఎంపీటీసీ బాల్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ తుమ్మల రమేష్,మావురం రాజు, గ్రామ రజక సంఘ సభ్యులు గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం,హెచ్ సి యుని సందర్శించిన ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు




**ఉప్పల్,మార్చి06(సూర్యరేఖ)** ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల బిఏ,బికాం లకు చెందిన ద్వితీయ సంవత్సరం విద్యార్థులు హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీని సందర్శించారు.ఈ సందర్భంగా వారు విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని రాజనీతిశాస్త్ర, అర్థశాస్త్ర,చరిత్ర,సామాజిక శాస్త్ర విభాగం వాణిజ్య, నిర్వహణ శాస్త్ర విభాగం ఆచార్యులు,పరిశోధక విద్యార్థులతో మమేకమయ్యారు.ఆయా విషయాలలో ఇటీవలి పరిశోధనల తీరును గురించి తెలుసుకున్నారు.విశ్వవిద్యాలయ గ్రంథాలయంని సందర్శించారు.పోటీ పరీక్షలకు సిద్ధమౌతున్న విద్యార్థులతో సంభాషించారు.ఈ సందర్భంగా నిర్వహణా శాస్త్ర ఆచార్యులు పి.రాజశేఖర్ "నిర్వహణశాస్త్రంతో ఉపాధి అవకాశాలు" అనే అంశంపై విస్తృత ఉపన్యాసం చేశారు.విద్యార్థులకి ఎంకాం, ఎంబిఏలతో కెరియర్ ఎలా ఉంటుందో తెలియజేశారు.ఈ క్షేత్ర సందర్శన కార్యక్రమంలో డా.సిహెచ్ సత్య నారాయణ (వాణిజ్య శాస్త్రం), డా.ఎన్.రాజశ్రీ (అర్థశాస్త్రం),పి.విజయ్ కుమార్ (రాజనీతి శాస్త్రం),పి.వెంకటేశ్వర్లు (చరిత్ర) అధ్యాపకులు, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## నిజాంపేటలో బిజెపి పార్టీ నాయకుల సంబరాలు..



**నిజాంపేట,మార్చి06(సూర్యరేఖ)** ఉమ్మడి మెదక్,అదిలాబాద్,కరీంనగర్,నిజామాబాద్, ఎమ్మెల్సీ పట్టభద్రులు టీచర్ల ఫలితాలలో బిజెపి పార్టీ అభ్యర్థులు గెలుపొందడంతో నిజాంపేట మండల కేంద్రంలో గురువారం మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో టపాకాయలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. పట్టభద్రులు టీచర్ల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఘన విజయం సాధించిన మల్కా కొమురయ్య, అంజి రెడ్డి,కి నిజాంపేట భారతీయ జనతా పార్టీ పక్షాన హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఎమ్మెల్సీ ఎన్నికలలో నిజాంపేట రామయంపేట బిజెపి కార్యకర్తలు నాయకులు కలిసి పనిచేసి అభ్యర్థులకు గెలుపొందించినందుకు జిల్లా మండల నాయకులకు ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణ ప్రజలు బిజెపి పార్టీకి మద్దతుగా ఉన్నారని,రానున్న రోజుల్లో తెలంగాణలో బిజెపి ప్రభుత్వం ఏర్పడుతుందని వారు దీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్,జిల్లా వైస్ ప్రెసిడెంట్ తీగల శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్,బీజేవైఎం ఉపాధ్యక్షులు ప్రశాంత్ గౌడ్, జనరల్ సెక్రెటరీ నరేష్ మహంకాళి,రాగి రాములు, సిద్ధ రాములు,చంద్రశేఖర్,జాలపోచయ్య, కుమార్, రాజిరెడ్డి,రమేష్,ప్రవీణ్,నవీన్ గౌడ్, రాజు,అవినాష్,శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన విఎస్ టి.కాలనీ ప్రోగ్రెసివ్ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు



**ఉప్పల్,మార్చి 06 (సూర్యరేఖ)** నూతనంగా ఏర్పాటైన విఎస్ టికాలనీ ప్రోగ్రెసివ్ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు గురువారం నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కొత్తగా ఏర్పడ్డ కమిటీ వాసులకు కార్పొరేటర్ శుభాకాంక్షలు తెలియజేసి కేవలం కాలనీ అభివృద్ధి కొరకు సంఘం పనిచేయాలని ఎలాంటి రాజకీయాలకు తావు లేకుండా పనిచేయాలని సూచించడం జరిగింది.ఈ సందర్భంగా కొత్తగా ఏర్పడ్డ సంఘం వారు కాలనీలోని వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ జాన్ వెస్లీ( రిటైర్డ్ డిసిపి) ఎన్.సుగుణాకర్ రావు,పి రోహిత్ కుమార్, ఎస్. అర్జున్,ఎస్.మధుకర్,టి.పురుషోత్తం,ఆర్.సాయిలు టి.సామ్రాట్,ప్రభు కుమార్, విశ్వనాథ్,కిరణ్ రెడ్డి, కిరణ్ మౌర్య,మహేష్ యాదవ్,రత్నగిరి,రవీందర్ రెడ్డి,భాస్కర్, శంకర్ ఎనముల,విష్ణు వర్ధన్, కోటేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ కట్ట మైసమ్మ తల్లి దేవాలయంలో ఘనంగా విగ్రహ ప్రతిష్ట మహోత్సవం..

**ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఎన్ విఎస్ఎస్ ప్రభాకర్, కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు**



**ఉప్పల్,మార్చి 06 (సూర్యరేఖ)** రామంతపూర్ ప్రధాన రోడ్డులోని శ్రీశ్రీశ్రీ కట్టమైసమ్మ తల్లి దేవాలయంలో గురువారం విఘ్నేశ్వర స్వామి, నందీశ్వర స్వామి,సుబ్రహ్మణ్యేశ్వర స్వామి,కాశీ విశ్వనాథ్ స్వామి,విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది.ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్ విఎస్ఎస్ ప్రభాకర్, కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు,ఆలయ కమిటీ చైర్మన్ బండారు వెంకట్రావు,బిజెపి నాయకులు,ఆలయ కమిటీ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వ్యవసాయ విశ్వవిద్యాలయ మానవ వనరుల అభివృద్ధి కేంద్రం జాతీయ సంస్థ నార్మ్ తో అవగాహన ఒప్పందం

**వర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య**



**రాజేంద్రనగర్,మార్చి 06** ఇటీవల ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో నెలకొల్పిన మానవ వనరుల అభివృద్ధి కేంద్రానికి సాంకేతిక సహకారం అందించడం కోసం భారత వ్యవసాయ పరిశోధన మండలి సంస్థ అయిన నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్మెంట్ నార్మ్ తో అవగాహన ఒప్పందంపై ఆ సంస్థ డైరెక్టర్ డాక్టర్ ఆర్.సి.అగర్వాల్ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఇసి.హెచ్ విద్యాసాగర్ విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ అల్దాస్ జానయ్య సమక్షంలో సంతకాలు చేశారు.ఈ అవగాహన ఒప్పందం ప్రకారం వచ్చే మూడు సంవత్సరాలలో వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని విద్యార్థులు / సిబ్బందికి నూతన అంశాలు,వ్యక్తిత్వ వికాసం తదితర అంశాలపై నార్మ్ సహకారంతో శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామని విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య తెలియజేశారు.ఈ సందర్భంగా నార్మ్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.సి.అగర్వాల్ మాట్లాడుతూ...వ్యవసాయ విశ్వవిద్యాలయ అభివృద్ధికి తాము ఎప్పుడూ కట్టుబడి ఉన్నామని,అవగాహన ఒప్పందం చేసుకొనుటకు ముందుకు వచ్చిన విశ్వవిద్యాలయ ఉపకులపతిని అభినందించారు. వ్యవసాయ విశ్వవిద్యాలయంలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం,మానసిక వికాసం అంశాలు,సిబ్బందికి నిర్వహించే సాంకేతిక, నైపుణ్యాభివృద్ధి,పరిపాలన తదితర శిక్షణ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ మానవ అభివృద్ధి కేంద్రానికి తమ సంస్థ నుండి పూర్తి సహకారం అందిస్తామని అగర్వాల్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు డాక్టర్ బలరాం,డాక్టర్ ఝాన్సీరాణి, డాక్టర్ వి.రాములు, నార్మ్ అధికారులు పాల్గొన్నారు.

## మృతుని దహన సంస్కారాలకు ఆర్థిక సాయం..



**నిజాంపేట,మార్చి06(సూర్యరేఖ)** మండల కేంద్రానికి చెందిన భోదనం మల్లేషం (65) బుధవారం అనారోగ్యంతో మరణించడం జరిగింది.ఇట్టి విషయాన్ని గ్రామ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మెదక్ నియోజకవర్గ ఇన్చార్జ్ కంఠారెడ్డి తిరుపతిరెడ్డి,దృష్టికి తీసుకెళ్లడంతో మృతుని దహన సంస్కారాల కొరకై ఆయన సన్నితుల ద్వారా మృతుని కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు చల్మేటినాగరాజు, యూత్ అధ్యక్షులు మావురం రాజు,తాడెం మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీల విజయం బిజెపి కార్యకర్తలకు అంకితం





**ఘనంగా విజయోత్సవ సంబరాలు**

**బెల్లంపల్లి,మార్చి 06 (సూర్యరేఖ)** ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్,మెదక్,ఆదిలాబాద్ జిల్లాల భారతీయ జనతా పార్టీ పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీల విజయం బిజెపి కార్యకర్తలకు అంకితం అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి,మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి అన్నారు. ఎమ్మెల్సీలుగా భారీ మెజారిటీతో గెలుపొందిన చిన్న మైల్ అంజిరెడ్డి,మల్క కొమరయ్య ఘన విజయం సాధించడం హర్షణీయం అన్నారు. వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికలలో బిజెపి అభ్యర్థులు గెలిచిన సందర్భంగా బీజేపీ తాండూర్ మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు దూడపాక భరత్ కుమార్,అధ్యక్షతన విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు.బీజేపీ పార్టీ శ్రేణులు టపాకాయలు పేల్చి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజీ, మాజీ ఎమ్మెల్యే అమరరాజుల శ్రీదేవి,మండల అధ్యక్షులు దుడపాక భరత్ కుమార్,లు మాట్లాడుతూ... తెలంగాణలో ఉమ్మడి ఆదిలాబాద్ నుండి మొదలుకొని అలంపూర్ వరకు ప్రజలందరూ బీజేపీ వెంట ఉన్నారని ఎమ్మెల్సీ ఎన్నికలలో ధర్మం గెల్చిందని అన్నారు.ఆరు గ్యారెంటీలతో తెలంగాణ ప్రజలను మోసం చేసి అబద్ధపు పునాదుల మీద అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికలు చెంపపెట్టు లాంటివని అన్నారు.పట్టభద్రులు, ఉపాధ్యాయులు బీజేపీకే పట్టం కట్టారని,ఈ రాష్ట్రం,దేశంలో బిజెపియే శ్రీరామరక్ష అని ప్రజలు భావిస్తున్నారన్నారు.ఈ ఎన్నికలతో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గుణపాఠం చెప్పారని,ఇచ్చిన హామీలు ఇకనైనా పూర్తిస్థాయిలో నెరవేర్చులన్నారు.ఈ విజయం తమకు మరింత బాధ్యతను పెంచాయని, ప్రజలిచ్చిన బాధ్యతను బిజెపి తీసుకుని ప్రజల పక్షాన రానున్న రోజులలో కొట్లాడి ప్రజలకు బిజెపి అండగా ఉంటుందని అన్నారు.రానున్న స్థానిక ఎన్నికల్లో కచ్చితంగా బీజేపీ అభ్యర్థులు మాత్రమే గెలుస్తారని ప్రజలు ఈ ఎన్నికల ద్వారా తెలియజేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎఫ్ సిఐ బోర్డు సభ్యులు పులగం తిరుపతి, జిల్లా కౌన్సిల్ సభ్యులు రామగౌని, మహేందర్ గౌడ్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సుధీర్ గౌడ్, సీనియర్ నాయకులు కేశవరెడ్డి,జిల్లా కార్యదర్శి గోవర్ధన్, నల్లుల సంగీత,జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు సంఘర్ష సీతాలు,మండల ప్రధాన కార్యదర్శులు పుట్టా కుమార్,కోమండ్ల శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు రావుల మధుకర్,గుజ్జేటి శేఖర్, ఆవుల చందు, సీనియర్ నాయకులు రేవెల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

## ప్రియురాలు ఇంటి ముందే ప్రియుడి ఆత్మహత్యాయత్నం..



**రాజేంద్రనగర్,మార్చి 06** ప్రియురాలు ఇంటి ముందే ఓ ప్రియుడి ఫ్లోర్ క్లీనర్ మందు తాగి ఆత్మహత్యాయత్నంకు పాల్పడిన సంఘటన మైలార్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..బాగ్ లింగంపల్లికి చెందిన సోను (21) డిగ్రీ చదువుతున్నాడు.అతడు లక్ష్మీగూడ హౌసింగ్ బోర్డ్ కాలనీ, బృందావనం కాలనీకి చెందిన ఎల్.ఎల్.బి చదువుతున్న యువతి (21) మూడు సంవత్సరాలుగా ప్రేమించుకుంటున్నారు.ఇదిలా ఉండగా యువతి సోనును కాదనడంతో మనస్థాపానికి గురయ్యాడు.గురువారం యువతి ఇంటి ముందు ఉన్న మొదటి అంతస్తుపై ఎక్కి ఆత్మహత్య చేసుకుంటానని హల్చల్ చేసి ఫ్లోర్ క్లీనర్ తాగాడు.స్థానికులు గమనించి 100కు ఫిర్యాదు చేయడంతో హుటాహుటినా అక్కడికి చేరుకున్న పెట్రోల్ మొబైల్ యువకుడ్ని మొదటి అంతస్తు పైనుంచి కిందికి దించి వెంటనే 108 అంబులెన్స్ లో అతనికి ప్రథమ చికిత్స చేశారు.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## బిజెపి ఎమ్మెల్సీ విజయం పట్ల వ్యక్తం..



**రామయంపేట,మార్చి 06(సూర్యరేఖ)**ఫిబ్రవరి 27న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ,నరేంద్ర మోడీ బలపరిచినటువంటి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య గెలిచిన సందర్భంగా రామాయంపేట పట్టణంలోని వివేకానంద విగ్రహం దగ్గర భాజాపా కార్యకర్తలు, నాయకులు బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచుకోవడం జరిగింది.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు శీలం అవినాష్ రెడ్డి మాట్లాడుతూ...ఈ విజయం విద్యావేత్తలు గ్రామీణ ప్రాంత యువత విజయంగా బిజెపి నాయకులు అభివర్ణించారు.10 సంవత్సరాల మోడీ పాలనలో రాష్ట్ర ప్రజలు దేశ ప్రజలు ఈ తిర్పును ఒక రెఫరడంలా నిలపారని అన్నారు.రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కూడా ప్రజలు బిజెపి పార్టీకి దగ్గరై కాంగ్రెస్ పాలనకు విముక్తి కల్పించడం జరుగుతుందన్నారు.కాంగ్రెస్ అన్ని విధాల రైతులను,విద్యార్థులను,యువతను మోసం చేసి అధికారంలోకి వచ్చి ప్రజా వ్యతిరేకతను ఎదుర్కొంటుందన్నారు.రాబోయే స్థానిక సంస్థలు సర్పంచ్ ఎంపీటీసీ,జడ్పిటిసి మున్సిపల్ అసెంబ్లీఎన్నికల్లో కచ్చితంగా బిజెపి గెలుస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాగిరాములు, రామాయంపేట పట్టణ మండల అధ్యక్షులు శీలంఅవినాష్ రెడ్డి,నవీన్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు తీగల శ్రీనివాస్ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్,ఆకుల రమేష్,ప్రవీణ్ కుమార్,ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతల శేఖర్,బిజెపి సీనియర్ నాయకులు వెలుముల సిద్దారములు,బక్క యాదగిరి,మర్కు వెంకటేశం,నాగరాజు,ఏసి రెడ్డి, రవికాంత్, సంగయ్య,శేఖర్, వెలుముల రమేష్,శంకర్ గౌడ్,భాసం అనిల్,నితిన్, భరత్, ప్రశాంత్ గౌడ్,కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టాన్ని తుంగలో తొక్కిన అధికారులు





**చట్ట ప్రకారం అడిగితే తప్పుడు వివరాలు..**

**ఆగ్రహం వ్యక్తం చేసిన టై బజార్ నిర్వాహకులు..**

**సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్..**

**రామాయంపేట,మార్చి 06 (సూర్యరేఖ)**రామయంపేట మున్సిపాలిటీ పరిధిలో గత పది సంవత్సరాల నుండి జరుగుతున్న టై బజార్ కు సంబంధించి సమాచార హక్కు చట్టం ప్రకారం సమాచారం కోరగా రామాయంపేట మున్సిపాలిటీ అధికారులు తప్పుడు సమాచారం ఇచ్చారని టై బజార్ నిర్వాహకులు వెంకుగారి శ్రీధర్ రెడ్డి,భూమ రమేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ మేరకు తాము గత పది సంవత్సరాలు నుండి జై బజార్ కు సంబంధించి సమాచారం కోరగా 2015-2016 సంవత్సరానికి గాను కాంట్రాక్టర్ రూ.6.95 లక్షలు చెల్లించగా, మున్సిపాలిటీ అధికారులు మాత్రం రూ.7.20 లక్షలు చెల్లించినట్లు తెలిపారు.అలాగే 2017-2018 సంవత్సరానికి రూ.8,40 లక్షలు చెల్లించగా మున్సిపాలిటీ అధికారులు రూ.11 లక్షలు చెల్లించినట్లు తెలిపారు.అలాగే 2018-2019 సంవత్సరానికి గాను రూ.5.61 లక్షలు చెల్లించగా రూ.10.20 లక్షలు చెల్లించినట్లు మున్సిపాలిటీ అధికారులు తప్పుడు సమాచారం ఇచ్చినట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇలా తప్పుడు సమాచారం ఇచ్చిన మున్సిపల్ కమిషనర్ దేవేందర్ తోపాటు మేనేజర్ శ్రీనివాస్,అకౌంటెంట్ శ్రీధర్ రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# రద్దయిన రైలు పునరుద్ధరణకు కృషి చేసిన ఎంపి చిత్రపటానికి పాలాభిషేకం

**మందమర్రి,మార్చి06(సూర్యరేఖ)** కరోనా సమయంలో రద్దయిన కాజీపేట - బల్లర్ష రైలును పునః ప్రారంభానికి కృషి చేసిన పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ,చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకట స్వామి చిత్రపటాలకు మందమర్రి పట్టణ యూత్ కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. గురువారం మార్కెట్ ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పట్టణ యూత్ కాంగ్రెస్ నాయకుడు రాయబారపు కిరణ్ మాట్లాడుతూ... కాజీపేట్ నుండి బల్లార్షకు వెళ్లే రైలు గత కరోనా సమయంలో రద్దు కాబడిందని,గత బీఆర్ఎస్ నాయకుల నిర్లక్ష్యం వల్ల కరోనా తర్వాత రైలు పునః ప్రారంభం చేయలేదని,దీనివల్ల ప్రయాణికులు, వ్యాపారస్తులు, కార్మికులు,విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,సమస్యను తెలుసుకున్న పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ, చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి కలిసి గత ఐదు నెలల నుండి కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ,దక్షిణ మధ్య రైల్వే శాఖ అధికారులను పలుమార్లు సమావేశమై కోరగా, స్పందించిన రైల్వే శాఖ కాజీపేట - బల్లర్ష వెళ్లే రైలు పునః ప్రారంభించారని



తెలిపారు.ఈ రైలు పునః ప్రారంభం యువ నాయకుడు ఎంపి వంశీకృష్ణా, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకట్ స్వామి వల్లనే సాధ్యమైందని,ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మందమర్రి పట్టణ యూత్ కాంగ్రెస్ నాయకులు మండల యూత్ కార్యదర్శి బియ్యపు రవి కిరణ్,రామసాని సురేందర్, పానుగంటి లక్ష్మణ్,ధనుక్ రాజేష్,చోటు,గణేష్, మహేష్, జీవన్, రాజేష్, చింటూ, శేఖర్,శ్రీను,సుజిత్, అశ్రఫ్,సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

## ఫారెస్ట్ వాచర్ కు అండగా నిలిచిన తోటి ఉద్యోగులు..



**రామయంపేట,మార్చి 06 (సూర్యరేఖ)** రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ ఫారెస్ట్ వాచర్ కు తోటి ఉద్యోగులు అండగా నిలిచారు.రామాయంపేట మండలం కాట్రియాల తండాకు చెందిన శంకర్ నాయక్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడడంతో ఆస్పత్రి ఖర్చుల కోసం ఫారెస్ట్ సిబ్బంది రూ.10 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో లస్కర్ నాయక్,స్వామి,శ్రీను నాయక్,స్వామి,దుర్గ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ఆడపడుచు వివాహానికి పుస్తె మెట్టెలు అందజేత.

**తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా..**



**శివంపేట,మార్చి 06 (సూర్యరేఖ)** శివంపేట మండలంలోని నాను తాండకు చెందిన తేజవత్ లక్ష్మణ్-లక్ష్మి కూతురు పూజ వివాహానికి ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా తన సొంత నిధులనుండి పుస్తె మెట్టలు అందజేశారు.తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా మాట్లాడుతూ...ఆడపడుచు వివాహాలకు నాకు తోచిన సహాయ సహకారాలు ఎల్లప్పుడు అందజేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్,తాజా మాజీ ఉప సర్పంచ్ రాజపేట పద్మ వెంకటేష్,మాజీ సర్పచ్ అశోక్,మాజీ వార్డు సభ్యులు పోచాగౌడ్,వంజరి కొండల్,ముయ్యడి సింహం, దర్శన్,సాధక్ మోహన్ నాయక్,సురేష్ నాయక్, కిషన్ నాయక్,బాల్ సింగ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## దయానంద్ కు శుభాకాంక్షలు వెల్లువ..



**ఇబ్రహీంపట్నం,మార్చి06(సూర్య రేఖ)** తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం ప్రధాన కార్యదర్శి దయానంద్ జన్మదిన సందర్భంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కుమ్మర సంగం తరుపున శుభకంక్షలు తెలిపీ శాలువతో ఘనంగా సత్కరించారు.నా జన్మదిన సందర్భంగా మీరు నాకు శుభాకాంక్షలు తెలుపుటకు మీ సమయాన్ని కేటాయించినందుకు నాకు ఆనందంగా ఉంది.శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆడాల గణేష్,కొండాపురం శ్రావణ్ నడికుడి అశోక్,ఏరుకొండ రాములు,కాసుల పాండు, బసవపురం మల్లేష్,శివ,సంగం లడ్డు ,ఆనంద్,జిల్లెల శంకరన్న,మల్కాజ్గిరి యాదయ్య,శ్రీధర్ గౌడ్ వీరస్వామి గౌడ్,గుర్రం చంద్రశేఖర్,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగాం.

**బీజేపీ అధ్యక్షుడు గండు శ్రీనివాస్ గౌడ్**

**అచ్చంపేట,మార్చి06(సూర్యరేఖ)** రాష్ట్రంలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో రెండింటిని సొంతం చేసుకోవడం పార్టీ బలాన్ని, ప్రజాదరణను మరోసారి స్పష్టంగా చాటిందని బీజేపీ అచ్చంపేట పట్టణ అధ్యక్షుడు గండు శ్రీనివాస్ అన్నారు. తెలంగాణలో ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగామనేందుకు ఈ గెలుపు నిదర్శనమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా అచ్చంపేట పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో బీజేపీ శ్రేణులు మిఠాయిలు పంచుకుంటూ,టపాసులు పేల్చుతూ సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంగ్య నాయక్ మాట్లాడుతూ... ఈ విజయం చిరస్మ రణీయమని,తమ బాధ్యతను మరింత పెంచిందని పేర్కొన్నారు.విజయాన్ని అందించిన తెలంగాణ మేధావులు,టీచర్లు, పట్టభద్రులు,శ్రమించిన పార్టీ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.ఆదిలాబాద్- నిజామాబాద్- కరీంనగర్ -మెదక్ పట్టభద్రుల నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి,ఇదే సెగ్మెంట్ నుంచి టీచర్ ఎమ్మెల్సీగా మల్క కొమరయ్య గెలవడం గర్వకారణం. రాష్ట్రంలో ఏ ఎన్నికలు జరిగినా మేధావులు మొదలుకుని అన్ని వర్గాల ప్రజలు బీజేపీ వైపే మొగ్గుచూపుతున్నారని తెలిపారు.



బీజేపీ జిల్లా కార్యదర్శి సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యుడు ఇస్లావత్ శ్రీను నాయక్ మాట్లాడుతూ...ఎవరెన్ని కుట్రలు చేసినా,అసత్య ప్రచారాలతో బురదజల్లే ప్రయత్నం చేసినా తెలంగాణ ప్రజలు బీజేపీ వెంటే నిలబడ్డారన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం దున్నపోతు నిద్రను వీడి ప్రజా సమస్యల పరిష్కారానికి పాటు పడాలని స్పష్టం చేసారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రేణయ్య, రాంచంద్రయ్య, బిమయ్య,గోలి రెణయ్య, పత్య నాయక్,తేజస్విని, మహేశ్వరి, మధు భూపాని, భయ్యరాజు, చైతన్య చారి,అఖిల్ రెడ్డి,శివాజీ నరేష్, చందులాల్ చౌహాన్,శివచంద్ర,సురేష్ పమార్ వెంకటేష్, అనిల్, అభిరామ్, చందు, తదితరులు పాల్గొన్నారు.

## పలు వివాహాలకు హాజరైన చేగుంట మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్



**చేగుంట,మార్చి 06 (సూర్యరేఖ)** మెదక్ జిల్లా చేగుంట మండలం,చేగుంట గ్రామానికి చెందిన చాకలి యాదగిరి మణిమల కూతురు వివాహానికి కుటుంబ సమేతంగా హాజరై నూతన వధూవరులను మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్ ఆశీర్వదించారు.అలాగే చిన్న శంకరంపేట ఫంక్షన్ హాల్లో జరిగినటువంటి చేగుంట గ్రామానికి చెందిన పూల బోయిన అనిత ఎల్లం కూతురు ప్రవళిక లక్ష్మణ్ వివాహానికి కూడా కుటుంబ సమేతంగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరితోపాటు భోపాల్ సతీష్,మహేష్,బాలయ్య,రవి, తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల విజయంతో భాజపా నాయకులు సంబరాలు..





**చేగుంట,మార్చి 06 (సూర్యపేట)** ఉత్తర తెలంగాణలో టీచర్ ఎమ్మెల్సీ,పట్టభద్రుల ఎమ్మెల్సీ గెలిచిన సందర్భంగా చెగుంట మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం దగ్గర రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం మండల పార్టీ ఆధ్వర్యంలో విజయోత్సవ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ...రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలుగాని హామీలు ఇచ్చి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని,ఇచ్చిన హామీలను తుంగలో దొరికి అబద్దాలు ప్రచారం చేయడం వల్లనే ఉత్తర తెలంగాణలోని 13 జిల్లాల ప్రజలు 33 ఎమ్మెల్యే నియోజకవర్గాల్లో,ఆరు ఎంపి స్థానాల్లో 277 మండలాల్లో బిజెపికి స్పష్టంగా ఓట్లు వేసి కేంద్రంలో రాష్ట్రంలో డబల్ ఇంజన్ సర్కార్ ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తెలిపారు.టీచర్ ఎమ్మెల్సీ స్థానాన్ని పట్టభద్రుల స్థానాన్ని బిజెపికి కట్టబెట్టారన్నారు.రాబోయే కాలంలో తెలంగాణలో బిజెపి జండా ఎగరవేస్తుందని వారన్నారు.ఈ సందర్భంగా గాంధీ చౌరస్తాలో టపాకాయలు కాల్చి స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్ర్యమంలో మండల అధ్యక్షుడు చింతల భూపాల్,బీజేపీ ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం గణేష్ రవికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్లారెడ్డి,ఉపాధ్యక్షుడు భిక్షపతి, విహెచ్పీ ఖండ ప్రముఖ్ సురేష్,మండల అధ్యక్షుడు భూపాల్ రెడ్డి,టెలికం మెంబర్ బాలచందర్, నాగరాజ్, మండల ఉపాధ్యక్షుడు సాయిబాబా, ప్రధాన కార్యదర్శి నర్సింలు, సీనియర్ నాయకులు హరిశంకర్, వేణు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం..



**శివంపేట,మార్చి 06 (సూర్యరేఖ)**శివంపేట్ మండలంలోని గుండ్లపల్లి గ్రామంకు చెందిన ఉప్పు నూతుల రామ గౌడ్ అకస్మాత్తుగా మరణించడం జరిగింది.ఈ విషయం గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న ప్రజల ఆపద్బాంధవుడు శివంపేట్ మండల పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామ్ రెడ్డి వారి కుటుంబానికి తన సొంత డబ్బులు అక్షరాల రూ.5 వేలు ఆర్థిక సహాయం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు షఫీయోద్దీన్,గౌర్రె సత్య నారాయణరెడ్డి, ఎలకంటి వినోద్,ఉప్పు నూతులు దత్తుగౌడ్,తాల కృష్ణగౌడ్,ఉప్పు నూతుల శివకుమార్ గౌడ్,గడ్డం సతీష్,మోహిన్ యొద్దీన్,గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ తాటి కిష్టయ్య,బాదారి శ్రీనివాస్ రెడ్డి,ఉప్పు నూతుల సత్య నారాయణగౌడ్,ఎల్కంటి లక్సయ్య, వత్తూరు సత్య నారాయణ,గ్రామ ప్రజలు,ముఖ్య నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తకు ఆర్థిక సాయం..



**శివంపేట,మార్చి 06 (సూర్యరేఖ)** శివంపేట్ మండలంలోని చిన్న గోటిముక్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త శ్రవణ్ కుమార్ కు రోడ్డు ప్రమాదంలో గాయాలు అయ్యాయి.ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులి మామిడి నవీన్ గుప్తా తన సొంత నిధులతో వారికీ రూ.5 వేలు ఆర్థికసహాయం చేసారు. ఈ సందర్భంగా పులిమామిడి నవీన్ గుప్తా మాట్లాడుతూ...కార్యకర్తలకు ఎటువంటి సమస్య అన్నా నా వంతు సాయం తప్పకుండా చేస్తానని ఈ సందర్భంగా ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,ఏతేశామ్,హరిగౌడ్,నవీన్, ఆంజనేయులు,రవి,తోఫిక్,షఫీ,ఇబ్రహీం,ముజాఫర్ పాల్గొన్నారు.

# వరి పొలాలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు

**మందమర్రి,మార్చి 06 (సూర్యరేఖ)** మందమర్రి మండలంలోని పొన్నారం,లేమూర్ గ్రామ శివారు వరి పొలాలను వ్యవసాయ అధికారులు పరిశీలించారు. గురువారం చెన్నూరు ఏడీఏ బానోత్ ప్రసాద్ విస్తరణ అధికారులు ముత్యం తిరుపతి, కనకరాజులతో కలిసి పొలాలను పరిశీలించి రైతులకు సలహాలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ...వరి పొలాలు చిరు పొట్ట దశలో ఉండి అగ్గి తెగులు,కాండం తొలుచు పురుగు ఆశించినట్లు గుర్తించి,అగ్గి తెగులు ఆశించినప్పుడు వరి ఆకులపై గోధుమ ఎరుపు కలగలిసిన నూలు కండి ఆకారపు మచ్చలు ఏర్పడి క్రమేణ అవి కలిసిపోయి ఆకులు ఎండిపోతాయని,మెడ విరుపు కూడా వస్తుందని తెలిపారు. నివారణకు ట్రీసైక్లోజోల్ 75 డబ్ల్యూ.పి కలది 120 గ్రాములు, 50 గ్రాముల ప్లాంటుమైసిన్ తో కలిపి పైరుపై పిచికారీ చేసుకోవవాలని



తెలిపారు.అదే విదంగా కాండం తొలచు పురుగు నివారణకు కార్తాప్ హైడ్రోక్లోరిడ్ 50 శాతం ఎస్.పి కలది.250 నుంచి 400 గ్రాములు లేదా క్లోరాంతనిలిప్రోల్ 18.5 ఎస్.సి కలది 60 మీ.లీ.ఒక ఎకరానికి పిచికారీ చేసుకోవాలని తెలిపారు. అధికారులతో పాటు రైతులు పెంచాల మధు, పెంచాల రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీమార్గం,రాజా మార్గం లోక్ ఆదాలత్ సద్వినియోగం చేసుకోండి..

**ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి**




**నిజాంపేట,మార్చి6(సూర్యరేఖ)** ఈనెల 8న నిర్వహించే జాతీయ లోక్ ఆదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని నిజాంపేట ఎస్సై శ్రీనివాస్ రెడ్డి అన్నారు.గురువారం ఎస్ఐ మాట్లాడుతూ...పోలీస్ కేసులలో తదితర వాటిపై కేసు నమోదైన వ్యక్తులు లోక్ ఆదాలత్ వినియోగించుకోవాలన్నారు.రాజీమార్గమే రాజమార్గమని రాజీ ద్వారా కేసును పరిష్కరించుకోవచ్చని కేసు నుండి విముక్తి పొందవచ్చని తెలిపారు.జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

సూర్య
శుక్రవారం 7 మార్చి 2025

# వారందరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలి







**ట్రాఫిక్ నిబంధనలు పాటించి,రోడ్డు ప్రమాదాలు నివారించాలి..**
**ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలి..**
**బస్సు స్టాప్ లో ఆటోలు నిలపొద్దు..**
**బస్సు స్టాపుల్లో నిలిపిన ఆటోలకు చలాన్లు వేస్తాం..**

**రాజేంద్రనగర్,మార్చి 06** ఆటో డ్రైవర్ లు ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలని రాజేంద్రనగర్ ట్రాఫిక్ సీఐ రాజేందర్ గౌడ్ అన్నారు. గురువారం ఆరాంఘర్ చౌరస్తాలో ఆటో డ్రైవర్లు వాహనం నడిపే సమయంలో డ్రైవర్లు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సిఐ రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ...ఆటో డ్రైవర్లు తమ వెంట లైసెన్స్, ఇన్సూరెన్స్ సరైన వాహన పత్రాలు లేకుంటే వాహనాలు సీజ్ చేస్తామని సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దని, వాహనానికి సంబంధించిన ఇన్సూరెన్స్ పత్రాలు, లైసెన్సులు తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనం నడపరాదని,తక్కువ దూరం ఉన్న రాంగ్ రూట్ లో ప్రయాణించవద్దని తెలిపారు. ఆటోలు కెపాసిటీకి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని, రోడ్డు మీద వెళుతున్నప్పుడు ఇతర వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా డ్రైవింగ్ చేయాలన్నారు.అతివేగం ప్రమాదకరమని,జాతీయ రహదారి పై అప్రమత్తంగా ఉండాలన్నారు.ప్రతి ఆటోకు కచ్చితంగా నెంబర్ ప్లేట్ కలిగి వుండాలని, మైనర్ లకు వాహనాలు ఇవ్వవద్దని తెలిపారు. ప్యాసింజర్ వాహనదారులు పరిమితిని మించి ప్రయాణికులను ఎక్కించి ప్రాణాల పైకి తెచ్చుకోవద్దని, మద్యం తాగి వాహనాలు నడపరాదని సూచించారు.ప్రతి ఆటోకు కచ్చితంగా నెంబర్ ప్లేట్ కలిగి వుండాలని,మైనర్ లకు వాహనాలు ఇవ్వవద్దని తెలిపారు. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ప్రధాన చౌరస్తాలు,బస్సు స్టాపులు ఆరాంఘర్ చౌరస్తాలలో ఎక్కడపడితే అక్కడ ఆటోలను నిలిపి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని గుర్తించినట్లు తెలిపారు. ఆటోలను బస్ స్టాప్ లో నిలిపితే చలానాలు వేస్తామని హెచ్చరించారు.ప్రజలకు అసౌకర్యం కలగకుండా ఆటోలను నిలపాలని సూచించారు.

## ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించాలి

### కొడిమ్యాల ఠాణాను తనిఖీ చేసిన ఎస్పీ అశోక్ కుమార్




**జగిత్యాల :** ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమర్థవంతమైన సేవలు సేవలాందిస్తూ సత్వర న్యాయం జరిగేలా పోలీసులు కృషి చేయాలనీ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు.జిల్లా లోని కొడిమ్యాల పోలీస్ స్టేషన్ ను గురువారం సందర్శించి పోలీస్ స్టేషన్ లో సిబ్బంది పని తీరు,పోలీసు స్టేషన్ పరిధిలోని పరిసరాలను పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా గ్రామాలలో సిసిటీవిల ప్రాముఖ్యత, వాటి పట్ల అవగాహన కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలని సూచించారు.సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రమాదాల నివారణకు ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలన్నారు. పాత నేరస్థుల కదలికలపై నిఘా పెడుతూ విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలన్నారు.ప్రతి ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని,వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా ఉంటూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పని చేయాలని తెలిపారు. ఎస్పీ వెంట కొడిమ్యాల ఎస్సైసందీప్, పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

## హిందూ, ముస్లిం ఐక్యతకు ప్రతీక రాయచోటి




**రాయచోటి :** హిందూ ముస్లింల ఐక్యతకు జాతీయ సమైక్యతకు ప్రతీక రాయచోటి అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా పేర్కొన్నారు గురువారం రాయచోటి లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పట్టణంలో ఇక్కడ స్థానికంగా ఉన్న హిందూ ముస్లిం సహోదరులు అందరూ బాగా కలిసిమెలిసి ఉన్నామని, ఇరువురి పండుగలను కలసికట్టుగా ఆనందంగా ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకుంటూ జరుపుకుంటున్నామని చెప్పారు అయితే రెండు రోజుల క్రితం రాయచోటి వీరభద్రస్వామి పార్వేట ఉత్సవంలో జరిగిన చిన్నపాటి అల్లర్లు దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు ఈ అల్లర్లు కూడా బయటనుంచి వచ్చిన వ్యక్తులే సృష్టించారని అనుమానం వ్యక్తం చేశారు. గాజుల ఖాదర్బాషా పేర్కొన్నారు. వీరభద్ర స్వామి పార్వేటి ఉత్సవాలు పారమండపం వద్దకు రాగానే చుట్టుపక్కల నివాసమున్న ముస్లిం సోదరులందరూ వారిని ఎంతో సోదర భావంతోగౌరవించి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కీర్తిశేషులు షౌకత్. వారి అన్నదమ్ములు చుట్టుపక్కల ఉన్న ముస్లిం సోదరులు ఎన్నో సంవత్సరాల నుండి భక్తాదులకుఅన్నదాన కార్యక్రమం కూడా చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జరిగిన ఘటనలో గమనిస్తే పల్లకి వెనక భాగం నుండి రాయచోటి వాసులు కాకుండా ఇతరులు వచ్చి ఈ ఘటనకు దారి తీసిన కారణాలు స్పష్టంగా కనబడుతున్నాయి కావున ఎస్పీ గారు వీటిపై లోతుగా విచారించి చర్యలు తీసుకోవాలని తెలిపారు.మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిమరియు వారి తండ్రి మాజీ శాసనసభ్యులు నాగిరెడ్డి ముస్లింల కష్టనష్టాల్లో పాలుపంచుకుంటూ ముస్లిం లకు ఎంతో సన్నిహితంగా ఉండేవారని తెలిపారు కొన్ని రోజుల ముందు జరిగిన ఘటనలో కూడా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఎవరిపై కూడా కేసులు పెట్టకుండా ఎంతో కృషి చేశారని తెలిపారు అప్పట్లో కూడా మతసామరస్యం కొరకు ఇరు వర్గాలతో చర్చించి రాయచోటి ప్రశాంతంగా ఉండాలని కోరారు .ఇప్పుడు జరిగిన ఘటనలో కూడా ఎస్పీ కి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఇరువర్గాలపై కేసులు పెట్టవద్దని ఎంతో కృషి చేశారని తెలిపారు రాయచోటి ఎమ్మెల్యే మరియు రాష్ట్ర మంత్రిగా ఎంతో ప్రేమతో రాయచోటిలో ముస్లింలు ఎక్కువగా ఉన్నారు వారి కొరకు ప్రత్యేకంగా షాది ఖానా కావాలి ప్రస్తుత షాది ఖానా లో వసతులు లేవు అని అనేక వసతులతో నూతన షాదీఖానాలను నిర్మించాలని ఒకటిన్నర ఎకరా స్థలము కూడా షాదీ ఖానా కొరకు కేటాయించడం జరిగిందని తెలిపారు .అలాగే ఖాబ్రాస్తాన్ స్థలం కూడా పరిశీలించడం జరిగిందని తెలిపారు నూతన మసీదులకు ప్రహరీ గోడలకు మరియు నూతన మసీదుల ఇమామ్ మోజోన్ల వేతనాల గురించి ఆ మసీదుల పేర్లనువాఖఫ్ సీఈఓ గారికి కూడా ప్రతిపాదనలు పంపడం జరిగిందని తెలిపారు ఇలా ముస్లింలపై ఎంతో చిత్తశుద్ధితో రాయచోటిలో ముస్లింలను అభివృద్ధి చేయాలా అని ఆయన ముందుచూపుతో వెళ్తుంటే ఆయనపై కొంతమంది ఓర్వలేక సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు తప్పుడు ప్రచారాలు మానుకోవాలి అని గాజుల ఖాదర్ భాషా హితువు పలికారు మా ప్రియతమ నాయకులు మాజీ ముఖ్యమంత్రివర్యులు కీర్తిశేషులు స్వర్గీయ నందమూరి తారక రామారావు కూడా బంగ్లా కూడలిలో ప్రసంగిస్తున్న సమయంలో అజా వినిపించిన వెంటనే ప్రసంగం ఆపివేయడం జరిగింది అని చెప్పారు . మరియు తానా దగ్గరికి వచ్చేటప్పుడు కూడా పార్టీ పాటలు పెట్టకుండా ముస్లిం మనోభావాలను గౌరవించడం జరిగింది. తెలుగుదేశం పార్టీ అంటే సెక్యులరిజం పార్టీ . తెలుగుదేశం పార్టీలో ఉన్న ప్రతి నాయకుడు ఒకరి మనోభావాలు దెబ్బతీసే విధంగా ప్రవర్తించడు. రాయచోటి పట్టణంలో కూడా అనాదిగా వస్తున్న ఒక సాంప్రదాయము టానా వద్ద జామియా మసీదు మరియు చూనా మసీదు ఈ మసీదులకు దూరం కేవలం నూరి మీటర్లు మాత్రమే ఇక్కడ ఎప్పటినుండి వస్తున్న ఆచారం ప్రకారంగా ముస్లిం మనోభావాలు దెబ్బతీయకుండా హిందూ సహోదరులు కూడా ఎటువంటి శబ్దాలు లేకుండా పల్లకిలను తీసుకో ని వెళ్తూ ముస్లింలను గౌరవిస్తూ వచ్చారు ఎన్నో సంవత్సరాల క్రితం మౌఖికంగా పెద్దలు కూర్చుని జరుపుకున్న ఒప్పందం ఇది అప్పటినుండి కూడా ఒకరికొకరు ఎంతో ప్రేమతో రాయచోటిలో హిందూ ముస్లిం భాయి భాయి అని మెలుగుతున్నాము కొన్ని కుట్రలు రాయచోటిలో అల్లర్లు సృష్టించాలని బయట నుండి వచ్చే వ్యక్తులు పాల్పడుతున్నారు. వారిపై గట్టిగా నిఘా ఉంచి చర్యలు తీసుకోవాలని ఎస్పీ గారికి కోరారు.అనంతరం జామియా మసీద్ కమిటీ సభ్యులు మైనార్టీ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మండిమహబూబ్ బాషా మాట్లాడుతూ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముస్లింలను ఎంతో గౌరవిస్తున్నారని రాయచోటి లో జరిగిన ఇస్తిమా అనేక ఏర్పాట్లు చేయించి ఇస్తిమా జరుపుకునేందుకు ఉత్తర్వులు కూడా ఇప్పించారని తెలిపారు. ఇరువర్గాల పై పెట్టిన కేసులను ఎత్తివేయాలని వారిలో కొంతమంది చదువుకునే పిల్లలు కూడా ఉన్నారని వారి భవిష్యత్తు నాశనం అవుతుందని ఎవరో చేసిన నేరానికి పిల్లలు బలి అవుతున్నారని ఎస్పీ ఆలోచించాలని విన్నవించారుఈ సమావేశంలో జమాయిత్ ఏ ఉల్మాయే హింద్ కమిటీ సభ్యులు రహమతుల్లా యూసుఫ్ రోఫా హైదర్ తదితరులు పాల్గొన్నారు

# నిజాం షుగర్ ఫ్యాక్టరీ భూములను ఇతర అవసరాలకు మళ్లించ కూడదు

**కేంద్రీయ నవోదయ విశ్వవిద్యాలయానికి వెంటనే భూములను కేటాయించాలి**
**హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలి**
**మూత పడిన చెక్కర ఫ్యాక్టరీలను వెంటనే పునరుద్ధరించాలి**
**బి.సి కులస్తుల రిజర్వేషన్లో అన్యమతస్తులను చేర్చకూడదు**
**రాష్ట్ర ప్రభుత్వం ఆలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలు నశించాలి**
**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్.భోగ శ్రావణి**



**జగిత్యాల :** రాష్ట్ర ప్రభుత్వం ఆలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలు నశించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జీ డా. భోగ శ్రావణి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ రైతు,విద్యార్థి వ్యతిరేక విధానానికి నిరసనగా బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కేంద్రంలోని గురువారం స్థానిక తాహసిల్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ భోగ శ్రావణి మాట్లాడుతూ జవహర్ నవోదయ విద్యాలయాన్ని అడ్డుకుంటున్న మాజీ మంత్రివర్యులు బోధన్ ఎమ్మెల్యే పి సుదర్శన్ రెడ్డి, ఆర్మూర్, బాల్కొండ, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గాలకు విద్యా పరంగా ప్రయోజనం కలిగేలా జవహర్ నవోదయ విద్యాలయాన్ని జక్రాన్‌పల్లి మండలం కలిగోట్ వద్ద భూకేటాయింపు జరగాలని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి
జిల్లా కలెక్టర్ ని కోరినట్లు తెలిపారు. అయితే మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి , బోధన్ షుగర్ ఫ్యాక్టరీకు చెందిన కేవలం 8 ఎకరాల భూమిలో జవహర్ నవోదయ విద్యాలయాన్ని నిర్మాణం జరపాలని ప్రతిపాదనలు పంపించారన్నారు.
నవోదయ విద్యాలయ స్థాపనకు కనీసం 30 ఎకరాల భూమి అవసరం ఉండగా, కేవలం 8 ఎకరాలు మాత్రమే ఇచ్చి, విద్యాలయ ఆమోదానికి అడ్డుతగిలే సుదర్శన్ రెడ్డి నవోదయ విద్యాలయం శాంక్షన్ కాకుండా అభివృద్ధికి నిరంతరం అడ్డుపడుతున్నారన్నారు.
అప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ గురించి కమిటీ వేయడం జరిగింది కానీ అప్పుడు కూడా ఏమీ చేయలేని పరిస్థితి మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలో కమిటీ వేయడం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వెంటనే పునరుద్ధరణ చేపడతామని చెప్పి దొంగ హామీలు ఇచ్చి ఇప్పుడు ఉన్నటువంటి కొంతమంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలే బుద్ధి తక్కువగా వ్యవహరిస్తున్నారన్నారు. ప్రైవేట్ మరియు గవర్నమెంట్ ఉమ్మడి ఆధీనంలో ఉన్నటు వంటి నిజాం షుగర్ ఫ్యాక్టరీ భూములను ఏ విధంగా నవోదయ స్కూల్ కి కేటాయిస్తారని, వాళ్లు బుద్ధి తెచ్చుకొని ఆలోచించాలన్నారు. నిజం షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తామని అబద్ధపు హామీలు ఇచ్చి కేంద్ర బిందువు అయిన షుగర్ ఫ్యాక్టరీ బోధన్ షుగర్ ఫ్యాక్టరీ కి ఎసరు పెట్టారు దాని సబ్ సెంటర్ అయినా ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ పరిస్థితి కూడా అంతే అని చెప్పక తప్పదు. జగిత్యాల జిల్లాలో ఉన్నటువంటి కాంగ్రెస్ నాయకులు మరి ముఖ్యంగా మంత్రి శ్రీధర్ బాబు కమిటీలో ఉన్నటువంటి నాయకులు ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని వాళ్ల చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి నిజాం షుగర్ ఫ్యాక్టరీలు ఎప్పుడు పున ప్రారంభిస్తారని చెప్పాలన్నారు. అదేవిధంగా నవోదయ విద్యాలయానికి వెంటనే స్థలాన్ని కేటాయించాలి లేకపోతే ఈ అసమర్థపు పాలన చేస్తున్నటు వంటి సీఎం రేవంత్ రెడ్డి గద్దె దిగిపోవాలని భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు.ఆనంతరం జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి కోసం నిధులు, విద్యా సంస్థలు మంజూరు చేస్తోంది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అసత్య ప్రచారాలు చేస్తూ, రాష్ట్ర అభివృద్ధిని సంకుచిత ఆలోచనలతో అడ్డుకుంటోందన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నలువల తిరుపతి, పార్లమెంట్ కో కన్వీనర్ గుంటుక సదాశివం, జిల్లా కార్యాలయ కార్యదర్శి జుంబర్తి దివాకర్, జగిత్యాల పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్,బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి చంద్రశేఖర్,పిల్లి శ్రీనివాస్, జగిత్యాల్ నియోజకవర్గం మరియు ధర్మపురి నియోజకవర్గ మండల అధ్యక్షులు,జిల్లా మండల పదాధికారులు ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మేం త్వరలో బీజేపీకి మరో గిఫ్ట్ ఇస్తాం’

-మొదటిపేజీ తరువాయి

‘ మేం బీజేపీకి ఎన్నో గిఫ్టులు ఇచ్చాం. బీజేపీ, బీఆర్ఎస్ కలిసి రంజాన్ గిఫ్ట్ ఇచ్చయా?, మేం కూడా బీజేపీకి త్వరలోనే మరో గిఫ్ట్ ఇస్తాం. బీజేపీ, బీఆర్ఎస్ మధ్య ఒప్పందాలు బయటకి వస్తున్నాయి. గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో ఓటర్ల తీర్పును గౌరవిస్తున్నాం. నరేందర్ రెడ్డికి ఓటేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. క్రియాశీలకంగా పని చేసిన కార్యకర్తలకు ధన్యవాదాలు. కాంగ్రెస్ అభ్యర్థిని ఓడగొట్టేందుకు బీఆర్ఎస్ బీజేపీ చీకటి ఒప్పందం చేసుకున్నాయి. బీజేపీ, బీఆర్ఎస్ ల ఫెవికాల్ బంధం గట్టిగా చేసేందుకు చేసిన కృషి అందరూ చూశారు. బీఆర్ఎస్ తమ అభ్యర్థిని ఎందుకు నిలబెట్టలేదు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రవీందర్ సింగ్ కి వచ్చిన ఓట్లు ఎన్ని?, తనకి బీఆర్ఎస్ సంపూర్ణ సహకారం ఇచ్చిందని రవీందర్ సింగ్



అన్నాడు. బీజేపీకి తోడుగా బీఆర్ఎస్ నిలబడింది’ అని శ్రీధర్ బాబు విమర్శించారు.
బీజేపీ, బీఆర్ఎస్ కలవడమనేది వారి పతనానికి తొలి అడుగు అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీని గెలిపించుకోవడానికి బీఆర్ఎస్ బాగా శ్రమించిందని విమర్శించారు. బీజేపీ, బీఆర్ఎస్ కలిసి తమకు ఎమ్మెల్సీ ఎన్నికల రూపంలో రంజాన్ గిఫ్ట ఇచ్చిందని భావిస్తే, త్వరలో తామూ ఇస్తామని వ్యాఖ్యానించారు. గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్దతిచ్చిన రవీందర్ సింగ్‌కు వచ్చిన ఓట్లు ఆయనకు వ్యక్తిగతంగా వచ్చినవే అన్నారు.

**రెండు పార్టీలు కలిసి ఓడించాయి: పొన్నం ప్రభాకర్**

బీజేపీ, బీఆర్ఎస్ కలిసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఓడించాయని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. అభ్యర్థిని పెట్టకుండా బీఆర్ఎస్... బీజేపీతో కుమ్మక్కైందని మండిపడ్డారు. కేటీఆర్, హరీశ్ రావు నియోజకవర్గాల్లో జరిగిన ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వారు ఎవరికి ఓటేశారో చెప్పాలని నిలదీశారు. ఈ ఓటమిని తాము సమీక్షించుకుంటామని అన్నారు.



# ఓటీటీలో శర్వానంద్ ‘మనమే’

శర్వానంద్, కృతీ శెట్టి హీరో హీరోయిన్లుగా, చైల్డ్ ఆర్టిస్టు విక్రమాదిత్య కీలక పాత్రలో నటించిన చిత్రం ‘మనమే’. శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వంలో టీజీ విశ్వప్రసాద్ నిర్మించిన చిత్రం ఇది. సుమారు ఏడాది తర్వాత ఓటీటీలోకి రానుంది. ఈమేరకు తాజాగా ప్రకటన కూడా వచ్చేసింది. పర్ఫెక్ట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా వచ్చిన ఈ సినిమా అనుకున్నంత స్థాయిలో ప్రేక్షకులను మెప్పించలేదు. కానీ, బాక్సాఫీసు వద్ద లాభాలను తెచ్చిపెట్టింది. శర్వానంద్ పుట్టినరోజు సందర్భంగా ‘మనమే’ సినిమా ఓటీటీ వివరాలను మేకర్స్ ప్రకటించారు. మార్చి 7న ‘అమెజాన్ ప్రైమ్ వీడియో’లో ఈ చిత్రం విడుదల కానుందని అధికారికంగా మేకర్స్ ప్రకటించారు. మనమే చిత్రం విడుదల సమయంలో బాక్సాఫీస్ బరిలో పెద్దగా సినిమాలు లేకపోవడంతో శర్వానంద్‌కు ప్లస్ అయింది. మనమే కథా నేపథ్యం చాలా బాగుంటుంది. ఇందులో వినోదంతో పాటు భావోద్వేగాలు ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అవుతాయి. హీరో శర్వానంద్ బైక్ రేసింగ్‌తో ప్రస్తుతం చాలా బిజీగా ఉన్నారు. శర్వా నంద్ హీరోగా అభిలాష్ కంకర్ డైరెక్షన్‌లో ‘రేజ్ రాజా’ (ప్రచారంలో ఉన్న టైటిల్) అనే మూవీ రూపొందుతోంది. ఈ చిత్రంలో మోటారు బైకు రేసర్‌గా శర్వానంద్ నటిస్తున్నారు. 1990 నుంచి 2000ల మధ్య కాలంలో జరిగే ఈ స్పోర్ట్స్ మూవీలో మాళవికా నాయర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. యూవీ క్రియేషన్స్ సంస్థ ఈ సినిమాను నిర్మిస్తోంది. త్వరలోనే ఈ మూవీని రిలీజ్ చేయాలనుకుంటున్నారు మేకర్స్. ఇదిలా ఉంటే... స్పోర్ట్స్ డ్రామా జానర్‌లో సినిమాలు చేసిన అనుభవం శర్వానంద్‌కు ఉంది. ‘మళ్ళీ మళ్లీ ఇది రాని రోజు (2015)’ మూవీలో రన్నింగ్ రేసర్‌గా, ‘పడి పడి లేచే మనసు (2018)’ మూవీలో ఫుట్‌బాల్ ప్లేయర్‌గా శర్వానంద్ నటించి, మెప్పించిన సంగతి తెలిసిందే.

# నాకు పవన్ కళ్యాణ్ గారంటే చాలా ఇష్టం



“నాకు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ గారంటే చాలా ఇష్టం. ‘ఖుషి’ నాకు బాగా నచ్చింది. ఎన్ని సార్లు చూశానో కూడా లెక్కలేదు. అలాగే, ‘పుష్ప’రాజ్ అల్లు అర్జున్ కూడా ఇష్టమే అన్నారు హీరోయిన్ దివ్య భారతి జీవీ ప్రకాష్ కుమార్ హీరోగా నటించడంతో పాటు నిర్మించిన సినిమా ‘కింగ్స్టన్’ ఈ శుక్రవారం తెలుగు, తమిళ భాషల్లో విడుదల అవుతోంది. ఇండియాలో ఫస్ట్ సి అడ్వెంచర్ థ్రిల్లర్ ఇది. ఇందులో దివ్యభారతి హీరోయిన్ గా నటించారు. ‘బ్యాచిలర్’ తర్వాత జీవీ ప్రకాష్ కుమార్ సరసన మరోసారి నటించారు. శుక్రవారం సినిమా విడుదల అవుతున్న సందర్భంగా మీడియాతో ముచ్చటించారు. ‘మహారాజా’లో కనిపించింది కాసేపే అయినా నాకు మంచి గుర్తింపు వచ్చింది. ఆ సినిమా తెలుగులో కూడా బాగా ఆడింది. తమిళంలో ఎంత మంచి పేరు వచ్చిందో... తెలుగులోనూ అంతే మంచి పేరు వచ్చింది. ఆ సినిమాతో కంపేర్ చేస్తే ఇది చాలా డిఫరెంట్ మూవీ. ఇండియాస్ ఫస్ట్ సీ అడ్వెంచర్ థ్రిల్లర్ సినిమా. అందులోనూ జీవీ ప్రకాష్ కుమార్ నిర్మాతగా చేస్తున్న తొలి సినిమా ‘కింగ్స్టన్’లో నేను నటించడం సంతోషంగా ఉంది. ఫస్ట్ నాకు ఆఫర్ వచ్చినప్పుడు ఆయన ఒక్కరే నిర్మాత. తర్వాత జీ స్టూడియోస్ వచ్చింది. సినిమా కోసం జీవీ ప్రకాష్ కుమార్ చాలా కష్టపడ్డారు. ‘బ్యాచిలర్’లో నేను సిటీ గాళ్ రోల్ చేస్తే... ‘కింగ్స్టన్’లో ఒక పల్లెటూరి అమ్మాయి రోల్ చేశారు. చేపలు పట్టడం ఆ ఊరి ప్రజల జీవనాధారం. సముద్ర తీరంలోని ఆ ఊరంతా మత్యకారులు ఉంటారు. వాళ్ళు సముద్రంలో చేపలు పట్టడానికి ఎందుకు వెళ్లడం మానేశారు? వాళ్ళకు ఉన్న శాపం ఏమిటి? దాన్ని హీరో హీరోయిన్లు ఏం చేశారు? అనేది సినిమా చూసి తెలుసుకోవాలి. నాది హీరో గాళ్ ఫ్రెండ్ రోల్. ఊరిని కాపాడటం కోసం హీరో ప్రయత్నిస్తే హీరోయిన్ ఎలా సాయం చేసింది? అతనితో సముద్రంలో ఎందుకు వెళ్ళింది? అనేది సినిమా చూసి తెలుసుకోవాలి. ‘కింగ్స్టన్’ను ఫ్రాంచైజీలో కూడా నా పాత్ర ఉంటుంది. తర్వాత పార్టుల్లో కూడా నా రోల్ కంటిన్యూ అవుతుంది. ఇందులో నేను యక్షన్ సీన్స్ చేశా. చాలా అరుదుగా ఇటువంటి క్యారెక్టర్లు లభిస్తాయి. ఫస్ట్ యాక్షన్ చేయడం కొంత థ్రిల్లింగ్ ఫీలింగ్. ఇందులో నేను రోప్ సీన్స్ చేశా. యాక్షన్ సీన్స్ చేయడం ఎంత కష్టం అనేది తెలిసింది. ఇటువంటి ఛాలెంజింగ్ ప్రాజెక్ట్ మరొకటి నాకు వస్తుందో లేదో తెలియదు. ఆల్రెడీ సినిమా చూశా. హ్యాపీగా ఉన్నాను. ఆడియన్స్ ఎప్పుడు సినిమా చూస్తారా? అని ఎగ్జైటెడ్ గా ఉన్నాను. తమిళంలో రెండు సినిమాలు చేశా. విడుదలకు సిద్ధంగా ఉన్నాయి. తెలుగులో రెండు ప్రాజెక్ట్స్ డిస్కషన్లో ఉన్నాయి.



# మోహన్ లాల్ సినిమాకు పోటీ కష్టాలు

మలయాళం బ్లాక్ బస్టర్ లూసిఫర్ కొనసాగింపుగా వస్తున్న ఎల్2 ఎంపురాన్ ఈ నెల 27 విడుదలకు రెడీ అవుతోంది. కేరళలో భారీ బిజినెస్ జరుపుకుంటున్న ఈ యాక్షన్ డ్రామాకు ఇతర భాషల్లో పోటీ వల్ల చిక్కులు తప్పడం లేదు. ముఖ్యంగా తెలుగు సంగతి చూస్తే మార్చి 28 నితిన్ రాబిన్ హుడ్, సితార మ్యాడ్ స్క్వేర్ ఒకే రోజు వస్తున్నాయి. బలమైన డిస్ట్రిబ్యూషన్ నెట్ వర్క్ వల్ల రెండింటికి సరిపడా థియేటర్లకు ఇప్పటి నుంచే అగ్రిమెంట్లు చేసుకుంటున్నారు. ఇంకోవైపు ఓ రెండు రోజులు అటుఇటు సల్మాన్ ఖాన్ సికందర్ వస్తుంది. దానికి మల్టీప్లెక్సుల కేటాయింపులు ఎక్కువగా ఉంటాయి. ఇవి చాలవన్నట్టు విక్రమ్ వీరధీర శూరన్ పార్ట్ 2 అదే మార్చి ఇరవై ఏడున దిగుతోంది. మోహన్ లాల్ తో పోల్చుకుంటే టాలీవుడ్ లో విక్రమ్ కే మార్కెట్ ఎక్కువ. సో ప్రాథమిక మద్దతు చియాన్ కే ఉంటుంది. అయితే ఎల్2 ఎంపురాన్ దర్శకుడు పృథ్విరాజ్ సుకుమారన్ తెలుగు ప్రమోషన్, డిస్ట్రిబ్యూషన్ ని తేలిగ్గా తీసుకోవడం లేదట. సలార్, ఎస్ఎస్ఎంబి 29 నటుడిగా తనకు పెరిగిన పాపులారిటీని వాడుకుంటూనే వీలైనంత పబ్లిసిటీ చేసేందుకు ప్లాన్ చేస్తున్నాడని సమాచారం. మైత్రి లేదా ఆసియన్ సురేష్ ఎవరో ఒకరు పంపిణి పరంగా సపోర్ట్ చేసేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారని సమాచారం. ఇవన్నీ ఎలా ఉన్నా ఎల్2కి మన దగ్గర పెద్దగా బజ్ లేదు. ఎందుకంటే లూసిఫర్ డబ్బింగ్ వెర్షన్ తొలినాళ్లలో ఏపీ, తెలంగాణలో పెద్దగా ఆడలేదు. దాన్నే చిరంజీవి గాడ్ ఫాదర్ గా రీమేక్ చేస్తే యావరేజ్ అయ్యింది. సో ఎల్2 కోసం ఎదురు చూస్తున్న జనాల సంఖ్య తక్కువే.

# మా అమ్మ గురించి అలా రాయొద్దు



‘మా అమ్మ గురించి అలా ఊహాజనిత వార్తలు రాయొద్దు. ప్రచారం చేయొద్దు’ అని ప్రముఖ గాయని కల్పన కుమార్తె.. మీడియాకు విన్నవించారు. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కల్పనను అంటిపెట్టుకునే ఉన్నట్టు ఆమె తెలిపారు. అమ్మ ఆరోగ్యం నిలకడగానే ఉంది. దీనిపై అపోహలు ప్రబలేలా మీడియా వ్యవహరించడం సరికాదు. అని ఆమె పేర్కొన్నారు. అంతేకాదు.. తన తల్లి ఆత్మహత్యా యత్నం చేయలేదని ఆమె స్పష్టం చేసింది. మా అమ్మ ఆత్మహత్య చేసుకునేందుకు పిరికి మనస్తత్వంతో లేదు. ఆమె చాలా ధ్రుఢంగా ఉన్నారు. ప్రశాంతత కోసం.. వేసుకునే నిద్రమాత్రల డోస్ కొంచెం ఎక్కువైంది. దీనిపై లేని పోని ప్రచారం చేయడం దారుణం. మా నాన్న-అమ్మ సంతోషంగానే ఉన్నారు. వారి మధ్య ఎలాంటి కలతలు లేవు. కానీ, మీడియాలో ప్రచారం అవుతున్నది వాస్తవం కాదు. ఇలాంటివాటిని ఆపేయండి అని కల్పన కుమార్తె మీడియాకు విజ్ఞప్తి చేశారు. కాగా.. కల్పన దక్షిణాదిలోనే కాకుండా.. ఖవ్వాలీ వంటి ఉత్తరాది సంగీతంలోనూ పేరు తెచ్చుకున్నారు. పంజాబీలోనూ ఆమె చేసే సంకీర్తనలకు ఆయా రాష్ట్రాల్లో మంచిపేరుంది. తాజాగా ఆమె నిద్రమాత్రలు వేసుకుని అపస్మారక స్థితికి చేరుకున్న విషయం తెలిసిందే.



# దేవర 2 ప్లానింగ్ ఎక్కడిదాకా వచ్చిందంటే

గత ఏడాది సెప్టెంబర్ లో విడుదలై బ్లాక్ బస్టర్ సక్సెస్ అందుకున్న దేవరకు కొనసాగింపుకి రంగం సిద్ధమవుతోంది. ఇన్ సైడ్ రిపోర్ట్స్ ప్రకారం దర్శకుడు కొరటాల శివ బృందం గత మూడు నెలలుగా ఆ పని మీదే ఉంది. అసలైన కథ ఇందులోనే ఉంటుందనే తరహాలో ఫస్ట్ పార్ట్ క్లైమాక్స్ ని ముగించడంతో సీక్వెల్ మీద అంచనాలు భారీగా ఉన్నాయి. ముఖ్యంగా ఎన్నో ప్రశ్నలకు సమాధానం పార్ట్ 2లోనే చెప్పాల్సి ఉంటుంది. దీనికి టైం పట్టేలా ఉంది కాబట్టి కొరటాల వేరే హీరోతో ఇంకో సినిమా చేస్తాడనే పుకార్లు వచ్చిన నేపథ్యంలో అవేవీ నిజం కాదని తెలిసింది. ఆయన ఫోకస్ మొత్తం దేవర 2 మీదే ఉంది. ఇక జూనియర్ ఎన్టీఆర్ విషయానికి వస్తే వార్ 2 చివరి దశలో ఉంది. హృతిక్ రోషన్ తో కలిసి చేయాల్సిన పాట షూట్ ఇటీవలే మొదలయ్యింది. ఇంకో వారం రోజుల్లో అయిపోతుంది. చిన్న ప్యాచ్ వర్క్ మినహా దాదాపు పూర్తయినట్టే. ప్రశాంత్ నీల్ డ్రాగన్ సెట్లో ఏప్రిల్ నుంచి రెగ్యులర్ గా అందుబాటులో ఉండబోతున్నాడు. ఇది అక్టోబర్ లేదా నవంబర్ లోగా పూర్తి చేయాలని టార్గెట్ గా పెట్టుకున్నారు. ఆలా చేస్తేనే 2026 సంక్రాంతి విడుదల సాధ్యమవుతుంది. ఎట్టి పరిస్థితుల్లో మిస్ కాకూడదనేది మైత్రి మూవీ మేకర్స్ లక్ష్యం. ఇవి అయిపోతే తారక్ చేతిలో కొత్త కమిట్ మెంట్స్ లేవు. సో దేవర 2కి మార్గం సుగమం అవుతుంది. ఈ సంవత్సరం చివర్లో లేదా జనవరి నుంచి షూటింగ్ కి వెళ్లిపోవచ్చు. బడ్జెట్ కూడా భారీగా పెంచబోతున్నారు. ఈసారి విలన్ సైఫ్ అలీ ఖాన్ తో పాటు బాబీ డియోల్ కూడా చేరతాడనే ప్రచారం నిజమేనని తెలిసింది.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,